Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం, జనవరి 03, 2025 | సంపుటి - 20 | సంచిక 97 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

### ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్ : కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. 2

# ఖజానాను ఖాళీ చేసిన బీఆర్ఎస్

### ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది

### పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రి పొన్నం

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. మిగతా 2లో



# 14 నుంచే రైతుభరోసా పంపిణీ

### రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన

### అసలుసిసలు సాగుదారులకే సాయం

### కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



హైదరాబాద్ :

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయ పడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి 2లో

# నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

### క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక

అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక

అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు



న్యూఢిల్లీ : క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. 2లో



2

## దీప్తి జువాంజిని వరించిన అర్జున అవార్డు

### పారిస్ట ఒలంపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ కైవసం

హైదరాబాద్ : తెలంగాణ అమ్మాయి దీప్తి జువాంజికి అర్జున అవార్డ్ వరించింది. దీప్తితో పాటు మరో తెలుగు యువతి అర్జున అవార్డుకు ఎంపిక అయ్యింది. విశాఖకు చెందిన అద్లెట్ జ్యోతి యర్రాజి కూడా అర్జున అవార్డ్‌కు ఎంపికయ్యింది.



2

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

### దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్ : తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున

## బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు

### ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష



పట్నా : ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రాలేదంటూ గాంధీ మైదానంలో ఆయన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షలో అవకతవకలకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మిగతా 2లో

# రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా

### ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఓకే

- మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టులు
- తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచాలని నిర్ణయం
- 14 అంశాల ఎజెండాలకు ఎపి క్యాబినెట్ ఆమోదం



# 14 నుంచే రైతుభరోసా పంపిణీ

శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ఱ÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

## దీప్తి జువాంజిని వరించిన అర్జున అవార్డు

వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్న విషయం తెలిసిందే. 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్‌లో 55.82 సెకన్‌లలో రేస్‌ని కంప్లీట్ చేసి తెలంగాణ యువతి కాంస్య పతకం కొల్లగొట్టింది. తద్వారా పారాలింపిక్స్‌లో ఇంటలెక్చువల్ ఇంపెయిర్మెంట్ విభాగంలో భారత్‌కు తొలి ఒలంపిక్ మెడల్ సాధించిన అ÷-లథెట్‌గా దీప్తి దీప్తి జివాంజి రికార్డ్ క్రియేట్ చేసింది. దీనికి ముందు జపాన్?లో జరిగిన వరల్డ్ పారా అ÷-లథెటిక్స్ ఛాంపియన్షిప్‌లోను 400ల మీటర్ల రేస్‌ను 55.07 సెకన్లలో పూర్తి చేసి దీప్తి సరికొత్త చరిత్ర సృష్టించింది. చిన్నప్పటి నుంచి మానసిక ఎదుగుదల సమస్యతో ఇబ్బంది పడ్డ దీప్తి.. ఖమ్మం డిస్ట్రిక్ అలథెటిక్ మీట్?లో కోచ్ నాగపూరి రమేష్ కంట్లో పడింది. దీప్తి అద్భుత టాలెంట్‌ను గుర్తించిన కోచ్ రమేష్.. ఆమెను హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పు÷-లలెల గోపీచంద్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ట్రైయినింగ్ ఇప్పించారు. హైదరాబాద్‌లో మెరుగులు దిద్దుకున్న దీప్తి తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది. పారిస్ పారాలింపిక్స్?లో మెడల్ గెలవడం ద్వారా దీప్తి పేరు తెలంగాణతో పాటు యావత్ దేశవ్యాప్తంగా మోరు మోగిపోయింది. ఈ నేపథ్యంలోనే విశ్వ క్రీడల్లో పతకం సాధించి దేశ జెండాను ప్రపంచ వేదికలపై రెపరెపలాడించిన దీప్తిని కేంద్రం అర్జున అవార్డుతో సత్కరించింది.

## రైతుబంధు సాయంపై మీనమేషాలు

### రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు

### కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

నిజామాబాద్ : సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యవహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైందన్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామన్న హామీ ఏడాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబంధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సంక్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది.రైతుభరోసా విధివిధానాల ఖరారుపై సర్కారు దృష్టి సారించినా అవి ఏమిటో చెప్పడం లేదన్నారు. అందరికీ పెట్టుబడి సాయం ఇస్తారా? లేక కొందరికే ఇస్తారా? అన్నది తేల్చాలన్నారు. ప్రస్తుతం యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడాన్ని ఎత్తిచూపింది. రైతుభరోసాపై అన్నదాతల్లో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడిసెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అయితే రైతుభరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.



## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ-లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్య్రం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷-లథెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷-లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ) స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్) మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జూడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్) రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అలథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

## రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా

అమరావతి : అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఎపి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ రి÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం.అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ.80 కోట్ల పెట్టుబడులకు అమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ఎస్ఐపిబి అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి అమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

## పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

### రెండు విడతల్లో 3,41,313 మంది నమోదు

నిజామాబాద్ : ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.

## ఖజానాను ఖాళీ చేసిన బిఆర్ఎస్

సిద్దిపేట : వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు

ఆందోళనకారుల బృందం సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమృత్‌లాల్ మీనాను కలిసిన తర్వాత కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. 48 గంటల్లోగా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే దీక్షకు దిగుతానని అన్నారు. ఆ సమయం ముగిసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆయన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు.

## రైతు భరోసాపై కొత్తగా దరఖాస్తులు

### 14 నుంచి అమలు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం చర్చించింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరై, రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసా అమలుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టొద్దని కమిటీ అభిప్రాయ పడినట్లు సమాచారం. రైతు భరోసా అమలు కోసం కొత్తగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించాలని నిర్ణయించారు. సంక్రాంతి పండుగ(జనవరి 14) నుంచి రైతు భరోసా అమలు చేసే అవకాశం ఉంది. ధరణి ప్రకారం కోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు సమాచారం. సాగు చేయని భూములు తీసేస్తే కోటి 30 లక్షల ఎకరాలకు రైతు భరోసా అందే అవకాశం ఉంది.

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి : వినోద్‌కుమార్

హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.



ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## పాలకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి !



దేశంతో పాటు ప్రపంచమంతా కొత్త సంవత్సరంలోకి అడుగిడిన వేళ..ప్రజలంతా కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటున్న వేళ..రాజకీయ నాయకులు, పాలకులు కూడా అదే ఆశయాలతో ముందుకు సాగితే దేశం పురోగమిస్తుంది. కానీ రాజకీయ నాయకులు ఎల్లవేళలా ఓటుబ్యాంకు దృష్టిలోనే ఆలోచనలు చేస్తున్నారు. అదే కోణంలో పథకాలు గానీ, పనులుగానీ చేస్తున్నారు. దీంతో దేశం ముందుకు సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,రూపాయి పతనం వంటి సమస్యలన్నీ మనం సృష్టించుకున్నవే. వాటిని పరిష్కరించుకునే ప్రయత్నం చేయడం లేదు. ధరల అదుపునకు చర్యలు లేవు. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా..రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. కొనుగోలుదారులు మాత్రం అధికధరలతో అవస్థలు పడుతున్నారు. ఇకపోతే 140కోట్ల మంది భారతీయులు ఉన్న మన దేశంలో కూలీల కొరతను ఎదుర్కొంటున్నాం. వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. దీనికతంటికి పాలకుల విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులను చేసి, పనులకు దూరం చేస్తున్నారు. ఈ సమస్యలపై చర్చించి ముందుకు సాగాలన్న బలమైన సంకల్పం పాలకుల్లో కొరవడింది. ఐదేళ్లు గడిచేలోగా..మరో ఐదేళ్లకు వేసుకునే ప్రణాళికలతో పాలకులు సాగుతున్నారు. సమిష్టి కృషితో దేశాన్ని ముందుకు నడిపిస్తు న్నామని ప్రధాని మోడీ నూతన సంవత్సరానికి ముందు ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అలా అయితే భారతదేశం పురోగమించదని, ప్రజలు సమస్యలు, అప్పులు, పన్నుల భారం నుంచి బయటపడరని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇకపోతే భాగస్వామ్య పక్షాలుగా ఉన్నా టిడిపి,జనసేన తదితర పార్టీలు కూడా చొరవ తీసుకుని మంచి సలహాలు కూడా ఇవ్వలేక పోతున్నాయి. పెన్షన్లు 4వేలకు పెంచి పంచడమే గొప్ప ఘన కార్యాంగా ఏపి సిఎం చంద్రబాబు భావిస్తున్నారు. మంత్రులు, పార్టీ పెద్దల సలహాలు తీసుకుని పాటించే ఆనవాయితీ మోడీకి ఎలాగూ లేదు. కనీసం భాగస్వామ్య పక్షాలతో అయినా చర్చించే పరిస్థితి లేదు. ఇకపోతే గతేడాది అనేక ముఖ్య ఘట్టాలను మనం పరిశీలించవచ్చు. దేశ రాజకీయాలకు సంబంధించినంత వరకు 2024 ఒక చారిత్రక ఘట్టంగా భావించాలి. కొడిగట్టి పోతున్న కాంగ్రెస్‌కు నూనె పోసి దీపం వెలిగించిన ఘనత మోడీదే. మోడీ నిరంకుశ విధానాలతో కాంగ్రెస్ మళ్లీ బతికి బట్టకట్టింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగి శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగడం ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాం. కానీ అయోధ్యలోనే బిజెపి పతనం చెందింది. కారణమేమంటే అక్కడి స్థానికులకు లబ్ది కలిగేలా, వారికి దారి చూపేలా పథకాలు అమలు కాలేదు. అయితే గత సంవత్సరం భారతీయ జనతా పార్టీకి సంబంధించి అత్యంత కీలకమైనదిగానే చెప్పుకోవాలి. రామమందిర నిర్మాణం జరిగిన వెంటనే మోదీ ఎన్నికలకు వెళ్లి ఉంటే ఏమి జరిగేదో కాని, ఆయన ఉన్నట్లుండి వ్యూహం మార్చి పూర్తిగా మోదీ పేరుతోనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దేశమంతటా మోదీ అనే వ్యక్తి ఆధారంగానే బీజేపీ ఎన్నికల బరిలోకి దిగింది. తన పేరు చెబితే దేశం దేశం ఏకమై ఉవ్వెత్తున జనం ముందుకు వచ్చి ఓటు వేస్తారని ఊహించుకున్న మోదీ 400 సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాని ఈ ప్రయోగం అంతగా సఫలీకృతం కాకపోవడంతో బీజేపీ కేవలం 240 సీట్లకే పరిమితమయింది. ఇదో రకంగా మోడీకి శరాఘాతంగా భావించాలి. ఈ విఘాతాన్ని అధిగమించాలంటే హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం తప్పదని మోదీ గ్రహించారు. అందుకే అన్నిశక్తులూ ఒడ్డి, అన్ని రకాల వ్యూహాలు పన్ని ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందేలా చేయడంతో దేశ రాజకీయ చిత్రపటంపై తనకు తిరుగులేదని అనిపించుకున్నారు. ఎన్నికల్లో గెలవడం తెలుసుకున్న మోడీ ప్రజల మనసులను మాత్రం గెలవలేకపోతున్నారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజలను నరకయాతన పెడుతున్నా సమీక్షించుకోవడం లేదు. ఈ క్రమంలో 2025 ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీకి సంబంధించి కీలక సంవత్సరంగా భావించాలి. మారుతున్న ప్రపంచ రాజకీయాల నేపథ్యంలో భారత్‌లో కూడా మార్పులు రావాల్సి ఉంది. రాజ్యాంగం, కులగణన, అదానీ కుంభకోణం వంటి అంశాలను లేవనెత్తుతున్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం కూడా అంత సులభం కాదు. పార్లమెంట్ చర్చలకు వేదిక కాకుండా కుమ్ములాటలకు రంగస్థలం కావడంపై ప్రతిపక్షాల కంటే మోదీయే జవాబుదారీ కావల్సి ఉంటుంది. మోడీ ఇంతవరకు గట్టిగా నిలబడి ఏదేని సమస్యపై చర్చించిన దాఖలాలు లేవు. పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం లేకుండా పోతున్నది. 2024లో దేశంలో దాదాపు పది సంవత్సరాల తర్వాత జాతీయ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం, ఈ ప్రభుత్వంలో తెలుగుదేశం వంటి దక్షిణాది పార్టీ ప్రధాన భాగస్వామి కావడం, ప్రధాన రాజకీయ పార్టీలు రెండు ప్రధాన కూటములుగా ఏర్పడడం మరో ముఖ్యమైన పరిణామం అని చెప్పక తప్పదు. బీజేపీ, కాంగ్రెస్ కూటములకు చెందని ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షను ఎదుర్కొంటున్నాయి. బీఆర్ఎస్, బీజేడి, వైసీపీ, ఆమ్‌ఆద్మీ పార్టీలు మనుగడకోసం కష్టపడు తున్నాయి. 2025 ఈ విషయంలో మరింత స్పష్టత నిస్తుందనడంలో సందేహం లేదు. అయితే మోడీ తన ఆర్థిక విధానాలను, పాలనా తీరును సమీక్షించుకోక తప్పదు. లేకుంటే మోడీ అస్తిత్వం కూడా ప్రశ్నార్థకం కాగలదు. దేశానికి దిశదశ చూపేలా రాజకీయాలు చేయాలి. ప్రజల బాటలో నడవాలి. అప్పుడే మోడీ నిలుస్తారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా ఆన్‌లైన్ బిజినెస్

### భారీగా ఆర్డర్ చేసిన కండోమ్స్..లో దుస్తులు
### ఫుడ్‌కు యధావిధిగానే పెరగిన డిమాండ్




న్యూఢిల్లీ,జనవరి2 : భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారత్‌లో ఏ వస్తువుల ఎక్కువగా ఆర్డర్ చేశారో తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. కొందరు ఫుడ్ ఆర్డరిస్తే, కొందరు డ్రింక్స్ పెడుతుంటారు. డిసెంబర్ 31న భారతీయులు ఎక్కువగా ఆర్డర్ చేసిన ఐటమ్స వివరాలను ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజాలు బ్లింకిట్, స్విగ్గీ, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ షేర్ చేశాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అత్యంత ప్రజాదరణ పొందిన వస్తువుల వివరాలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. ఊహించినట్లగానే కొత్త సంవత్సరంలో పార్టీలు బాగా జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రజలు స్నాక్స్ ఎక్కువ బుక్ చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్‌లో 2.3 లక్షల ఆలూ భుజియా ప్యాకెట్లు డెలివరీ అయ్యాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో సైతం గత రాత్రి 7.30 గంటలకే నిమిషానికి 853 చిప్స్ ఆర్డర్‌లు వచ్చాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ లో అత్యధిక బుకింగ్స్ పాలు, చిప్స్,చాక్లెట్, ద్రాక్ష, పన్నీర్ ఐటమ్స్ ఉన్నాయని వెల్లడించింది. కూల్ డ్రింక్స్, ఐస్ క్యూబ్స్ కూడా భారీగా ఆర్డర్ చేశారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్ ద్వారా డెలివరీ 6,834 ఐస్ క్యూబ్స్ ప్యాకెట్లు, అదే సమయానికి బిగ్ బాస్కెట్‌లో ఐస్ క్యూబ్‌ల ఆర్డర్‌లు 1290 శాతం పెరిగాయి. 7:41 గంటల సమయంలో 119 కిలోలు ఐస్ క్యూబ్స్ డెలివరీ అయ్యాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. బిగ్‌బాస్కెట్‌లో నాన్ ఆల్కహాలిక్ డ్రింక్స్ విక్రయాలు 552 శాతం పెరిగాయి. డిస్పోజబుల్ కప్పులు, ప్లేట్‌ల ఆర్డర్స్ సైతం 325 శాతం పెరిగాయి.

సోడా, మాక్‌టెయిల్ విక్రయాలు సైతం 200 శాతం పెరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా అత్యధిక విక్రయాలు జరిగిన మరో ఐటమ్ కండోమ్స్. డిసెంబర్ 31 మధ్యాహ్నం వరకే స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 4,779 ప్యాక్‌ల కండోమ్స్ డెలివరీ చేసింది. సాయంత్రం తరువాత నిరోధ్‌ల విక్రయాలు మరింత పెరిగాయి. బ్లింకిట్‌లో సైతం కండోమ్ అమ్మకాలు భారీగా పెరిగాయి. 1.2 లక్షల కండోమ్‌ల ప్యాకెట్లు డెలివరీ చేశామని వెల్లడించారు. లో దుస్తులు సైతం కొందరు ఆర్డర్ పెట్టడం విశేషం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కస్టమర్ కళ్లకు గంతలు కట్టి, చేతికి సంకెళ్లు కావాలని ఆర్డర్ చేసినట్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. వీటితో పాటు గతంలో ఎన్నడూ లేనంతగా కూల్ డ్రింక్స్, చిప్స్ విక్రయాలు పెరిగాయంటే ఎక్కువగా ఇంట్లో కుటుంబసభ్యులతో న్యూ ఇయర్ జరుపుకున్నారని ఈకామర్స్ దిగ్గజాలు చెబుతున్నారు.

# టీమిండియా ఆటతీరుతో బేజార్

### తీవ్ర ఒత్తిడిలో హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్



న్యూఢిల్లీ, జనవరి2 : మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి.. మరోవైపు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు పూర్తిగా సంక్లిష్టం.. ఈనేపథ్యంలో టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం పూర్తిగా వేడెక్కినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల టీమ్‌ఇండియా ఫలితాలతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలోని నాలుగో టెస్టులో తీవ్రంగా నిరాశపరిచిన స్టార్‌ప్లేయర్ల ఆటతీరుపై గంభీర్గ్ ÷ర్ అయినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌కు తిరిగివచ్చిన ఆటగాళ్లపై అతడు మండిపడినట్లు తెలుస్తోంది. ఇక చేసింది చాలు అని పేర్కొనట్లు సమాచారం. కొంతమంది ఆటగాళ్లు పేలవ షాట్లు ఆడి వికెట్లు కోల్పోవడంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. కోచ్‌గా బాధ్యతలు చేపట్టగానే.. ఆటగాళ్లు వారి మార్గాల్లోనే ఆడేందుకు గంభీర్ ఆరు నెలలు స్వేచ్ఛ ఇచ్చాడని.. కానీ ఇప్పుడు అదంతా ముగిసిందని పలువురు అంటున్నారు. ఇప్పటినుంచి జట్టు వ్యూహాలకనుగుణంగా ఆడనివారిపై వేటు వేసే దిశగా చర్యలు ఉంటాయని అతడు సంకేతాలు ఇచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాచ్‌కనుగుణంగా గంభీర్ తీసుకుంటున్న వ్యూహాలకు.. మైదానంలో ప్లేయర్ల ఆటతీరుకు మధ్య పొంతన ఉండటం లేదనే దానిపై చర్చ నడుస్తోంది. ఇటీవల ముగిసిన టెస్టులో రిషభ్ పంత్ బాధ్యతారాహిత్యంగా ఆడి వికెట్ సమర్పించు కున్నాడు. అదే మ్యాచ్‌ను కోల్పోవడంలో కీలకంగా మారింది. మరోవైపు కోహ్లీ మరోసారి తన బలహీనతను చాటుకొని స్లిప్‌లో చిక్కాడు. ఇక రోహిత్ శర్మ ఏ స్థానంలో వచ్చినా.. రాణించలేకపోతున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో రెండో ఇన్నింగ్స్‌ను జాగ్రత్తగా ప్రారంభించినప్పటికీ.. చివరికీ తన పాత ఆటతీరునే కొనసాగించి విఫలమయ్యాడు. ఇలా సీనియర్ల ఆటతీరు గంభీర్‌ను బాధించిందని.. త్వరలోనే తీవ్రమైన చర్యలకు అతడు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాహుల్ ద్రవిడ్ అనంతరం హెడ్ కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. టీమ్‌ఇండియాకు మిశ్రమ ఫలితాలే వస్తున్నాయి. శ్రీలంకతో వన్డే సిరీస్‌లో ఓటమి, స్వదేశంలో న్యూజిలాండ్‌పై వైట్‌వాష్, తాజా బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కోచ్‌పైనా విమర్శలు వస్తున్నాయి. జట్టు ఎంపిక విషయం, వ్యూహాల్లో గంభీర్ పాత్ర ఏంటనే దానిపై పలువురు ప్రశ్నలు సంధిస్తున్నారు.

# ఇంటివాడు కాబోతున్న యువ ఎంపి తేజస్వి



బెంగళూరు,జనవరి2 : దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీలలో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివారు కాబోతున్నారు. బెంగళూరు దక్షిణ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండోసారి గెలిచిన ఆయన చెన్నైకు చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ విషయాన్ని బెంగళూరులో ఆయన స్వయంగా ప్రకటించారు. మార్చి 24న ముహూర్తం నిర్ణయించినట్లు వెల్లడించారు. శివశ్రీ.. మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కళాశాలలో సంస్కృతంలో ఎంఏ పూర్తి చేశారు.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు



హైదరాబాద్,జనవరి2: కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

# సూర్యపేట జిల్లాలో విషాదం

### వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు

సూర్యాపేట,జనవరి2: సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### మృతి చెందిన భార్యాభర్తలు



జగిత్యాల,జనవరి2 : ధర్మపురి పట్టణంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళు న్న ఇద్దరు దంపతులను వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భర్త అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతులను రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60), కూస భాగ్యమ్మ(55)గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ధర్మపురి చర్చిలో ప్రార్థనల నిమిత్తం దంపతులిద్దరూ వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# 16 మంది టీచర్లపై వేటు

హైదరాబాద్, జనవరి2 : యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 3 జనవరి 2025

# జనం కోసం కాదు.. మన కోసం-2025



వాళ్లేదో అనుకుంటారు.. వీళ్లేదో అనుకుంటారు.. ఇదీ నేటి తరం, యువతరం ఆలోచిస్తున్న వ్యవహారం. ఎవరికోసమో మన జీవితాలను మనం జీవించేస్తున్నాం.. వాళ్లేదో అనుకుంటారు.. వీళ్లేదో అనుకుంటారు. ఇదీ నేటి తరం, యువతరం ఆలోచిస్తున్న వ్యవహారం. ఎవరికోసవెూ మన జీవితాలను మనం జీవించేస్తున్నాం.. వారెవరో ఏదో అనుకుంటారనో.. వీళ్లెవరో ఏదో అనుకుంటారనో.. మన దైనందిన జీవితాల ను సూత్రంలేని గాలిపటంలా తయారు చేసుకుంటున్నాం. అంటే.. వెంకటచలం ఒక మాటంటారు..మళ్లీ తిరిగి రానిది అని! అక్షరాలా నిజం. మరు జన్మ ఉన్నదో లేదో.. అన్నట్టు.. ఉన్నా కూడా మనం మనలాగే పుడతామనే ఖాయం ఏమీ లేదు. సో.. మన కోసం.. మనం జాగ్రత్త పడాల్సిన తరుణం కొత్త సంవత్సరమే- ట్రంప్ నకు ఎదురుదెబ్బ.. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఓ నివేదిక వెలువరించింది. ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటుతో మరణిస్తున్నవారిలో ఎక్కువ మంది భావోద్వేగాలను అదుపు చేసుకోలేక పోతుండడం వల్లే సంభవిస్తున్నాయని తేల్చి చెప్పింది. రుగ్మతలను దాచుకోవడం.. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ. పక్కవారి కోసం.. మనం కొత్త అలవాట్ల దారి పట్టడం వంటివి భావోద్వేగాలపై ప్రభావం చూపుతున్నాయని స్పష్టం చేసింది. ఈ ఒత్తిళు ... సరికాదని తేల్చి చెప్పింది. భావోద్వేగాలకు లోనుకాకుండా ఉండడమే ప్రధానమని స్పష్టం చేసింది. అంతేకాదు.. సమస్యలు చిక్కుకున్నప్పుడు.. మనసులో ఉన్న బాధను మానుతో అయినా గౌతమ్ అదానీ ఆర్థిక చిక్కులు.. భవిష్యత్తును బంగారు మయంగా ఊహించుకోవడం ప్రతి ఒక్కరికీ పెద్ద చిక్కేంకాదు. కానీ, ఆ ఊహలను సాకారం చేసుకునే ఓర్పు, నేర్పు, ప్రణాళికలే కనిపించడం లేదు. ఖరీదైన బంగ్లాలు.. కార్లు కొనేసి.. అప్పులు చేసేసి స్నేహితుల మెప్పుకోసమే.. కుటుంబంలోని సాటివారి స్థాయితోనో.. పోల్చుకుని పరుగులు పెట్టడం సరికాదని..దేశంలోని ఆర్థిక నిపుణులు కొన్నాళ్లుగా చెబుతూనే ఉన్నాయి. 2024లో క్రెడిట్ కార్డులు వాడేసిన వారు 12 కోట్ల మంది ఉండగా.. వీటిలో 11 కోట్ల మంది క్రెడిట్ కార్డులపై వాడుకున్న సొమ్ముకు రెట్టింపు జరిమానాలు చెల్లించారట. ఇది ఆర్బీఐ లెక్క! సో.. మనల్ని మనం కంట్రోల్ చేసుకుంటే.. జేబుకు.. మనకు కూడా ఆదానే కదా! 2025లో ఆదిశగా అడుగులు వేసే ప్రయత్నం చేద్దాం. దేశంలో 140 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. వీరిలో చిన్నారులు, యువత, వృద్ధులను తీసేస్తే.. 60 కోట్ల మందికి పైగా సాధారణ పౌరులు ఉన్నారు. అయితే.. ప్రస్తుతం ఉన్న బీమా పాలసీలను అనుసరిస్తున్న వారి సంఖ్య అక్షరాలా 30 కోట్లకు కూడా మించడం లేదని ఇటీవల ఆర్థిక శాఖ వెల్లడించింది. అంటే.. మన జీవితాల తర్వాత.. మనల్ని నమ్ముకున్నవారి జీవితాలకు మనం భరోసా ఇవ్వలేక పోతున్నాం. కాబట్టి ఏదో ఒక్క చిన్న పాలసీ అయినా.. తీసుకునే ప్రయత్నం చేస్తే.. మన తర్వాత.. కూడా మన వాళ్లు ఆనందంగా ఉండేందుకు వేదికలుగా మారొచ్చు! 2025లో ఆదిశగా అడుగులు వేద్దాం.. పక్కవారి కోసం కాకుండా.. మనకోసం జీవిద్దాం!!

## విధుల్లో నిర్లక్ష్యం.. యాదాద్రి జిల్లాల్లో 16 మంది టీచర్ల సర్వీస్ తొలగింపు




యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిన్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు.దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు.యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎవరీ నిమిష ప్రియా? మరణశిక్ష విధించేంత తప్పు ఏం చేసింది?




ఉపాధి కోసం విదేశాలకు వెళ్లటం బాగానే ఉన్నా.. ఆయా దేశాల్లోని నిబంధలకు అనువుగా తమను తాము మార్చుకునే క్రమంలో తప్పుడు మార్గాల బాట పడితే ఎలాంటి తిప్పలు ఎదురవుతాయన్న దానికి నిదర్శనంగా ఈ ఉదంతాన్ని చెప్పొచ్చు. దేశం కాని దేశంలో ఉన్నప్పుడు.. వేసే ప్రతి అడుగు ఆచితూచి వేయాలి. అందుకు భిన్నంగా స్వల్ప ప్రయోజనాల కోసం చేసే కొన్ని తప్పులు తర్వాతి కాలంలో పీకకు చిక్కుకుంటాయి. దీనికి నిదర్శనంగా కేరళకు చెందిన నిమిష ప్రియ ఉదంతాన్ని చెప్పొచ్చు. ఒక హత్య కేసులో దోషిగా నిరూపితవ్రై.మరణశిక్షను ఎదుర్కొంటున్నారు. త్వరలోనే ఆమెకు విధించిన శిక్ష ను అమలు చేసేందుకు ఆ దేశం సిద్ధమవుతోంది. మరోవైపు. ఆమెను రక్షించేందుకు భారత విదేశాంగ శాఖ సైతం ప్రయత్నిస్తోంది. మరోవైపు ఆవెు కుటుంబ సభ్యులు సైతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాదరు. ఇంతకూ అసలేం జరిగిందన్న వివరాల్ని చూసినప్పుడు సినిమా కథలా కనిపించటం ఖాయం. ట్రంప్ నకు ఎదురుదెబ్బ.. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు కేరళకు చెందిన నిమిష ప్రియా నర్సు కోర్సు పూర్తి చేసి 2008లో యెమెన్ కు వెళ్లి అక్కడ జాబ్ లో చేరింది. 2011లో కేరళకు తిరిగి వచ్చి.. థామస్ అనే వ్యక్తిని పెళ్లాడింది. ఆ తర్వాత యెమెన్ లో ఒక క్లినిక్ తెరవాలన్న ప్లాన్ చేసింది. అయితే.. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి.. వ్యాపార భాగస్వామితోనే సాధ్యమవుతుంది. దీంతో.. యెమెన్ కు చెందిన తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని తమ వ్యాపార భాగస్వామిగా చేసుకున్న నిమిష – థామస్ జంట తాము అనుకున్నట్లు వ్యాపారాన్ని స్టార్ట్ చేశారు. గౌతమ్ అదానీ కొన్నాళ్ల తర్వాత తన కుమార్తెకు సంబంధించిన సంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వీరంతా కేరళకు వచ్చారు. వేడుక పూర్తి కాగానే నిమిష యెమెన్ వెళ్లిపోగా.. ఆమె భర్త థామస్.. కుమార్తె కేరళలోనే ఉండిపోయారు. అయితే.. దీన్ని అదునుగా తీసుకున్న యెమెన్ దేశస్తుడు (మెహది) ఆమె నుంచి డబ్బులు లాక్కోవటంతో పాటు.. వేధింపులకు గురి చేసినట్లుగా నిమిష కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అంతేకాదు.. నిమిషను తన భార్యగా మెహది చెప్పుకోవటం మొదలు పెట్టి.. ఆమె పాస్ పోర్టు.. ఇతర పత్రాల్ని లాక్కొన్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఒక దశలో ఆవెునుు తన కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడనివ్వకుండా ఆంక్షలు విధించాడు. స్విగ్గీలో రికార్డ్ స్థాయి కండోమ్ ఆర్డర్స్ ఈ నేపథ్యంలో 2016లో అతడిపై అక్కడి పోలీసులకు నిమిష పిర్యాదు చేశారు. కానీ.. వారు పట్టించుకోలేదు. అతగాడి వేధింపులను భరించలేని నిమిష.. అతడికి మత్తుమందు ఇచ్చి.. అక్కడి నుంచి పారిపోవాలని భావించింది. అయితే.. ఆమె ఇచ్చిన మత్తుమందు డోస్ ఎక్కువ కావటంతో అతను చనిపోయాడు. దీంతో అతడి డెడ్ బాడీని ఒక వాటర్ ట్యాంకులో పడేసి.. ఆమె సౌదీకి వెళ్లే ప్లాన చేసింది. ఈ క్రమంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. యెమెన్ దేశ నిబంధనల ప్రకారం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పరిహారం చెల్లిస్తే.. నిందితులను క్షమించి వదిలేసే అవకాశం ఉంది. దీంతో ప్రియ కుటుంబం దాదాపు 40వేల డాలర్లు .. మన రూపాయిల్లో చెప్పాలంటే రూ.34.2 లక్షల వరకు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. బాధితుడి కట్నుంబంతో చర్చలు జరిపేందుకు భారత దౌత్య కార్యాలయం ఏర్పాటు చేసిన లాయర్ అబ్దుల్ అమిర్ 20వేల డాలర్లు డిమాండ్ చేశారు. దీంతో చర్చలు మధ్యలో ఆగిపోయాయి. మరోవైపు.. 2017 నుంచి యెమెన్ జైల్లో ఉన్న నిమిషకు కొద్ది నెలల్లో మరణశిక్ష విధించేందుకు వీలుగా ఆ దేశ అధ్యక్షుడు రషీద్ అల్ అలిమి ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో నిమిషను కాపాడేందుకు ఉన్న ప్రతి అవకాశాన్ని వెతుకుతున్నట్లుగా విదేశాంగ ప్రతినిధి రణ్ ధీర్ జైస్వాల్ చెబుతున్నారు. అనుకోకుండా జరిగిన నేరానికి నిమిష ఇప్పటికే ఏళ్ల తరబడి జైల్లో మగ్గుతోంది. ఆమె ప్రాణాల్ని కాపాడి.. కేరళకు తిరిగి వచ్చేలా జరగాలని ఆశిద్దాం.

# ప్రేయసి కోసం పాక్ కు వెళ్లాడు.. పోలీసులకు చిక్కాడు




ప్రేమ ఏమైనా చేయిస్తుంది. ఉత్తర ప్రదేశ్ కు చెందిన ఒక యువకుడు ఆన్ లైన్ లో తనకు పరిచయమై.. ప్రేయసిగా మారిన వేళ.. ఆమెను ఏదోలా కలుసుకోవాలన్న తలంపుతో ఏకంగా దేశ సరిహద్దుల్ని అక్రమంగా దాటేశాడు. ఈ క్రమంలో పాక్ పోలీసులకు చిక్కి.. ఇప్పుడు జైలుపాలయ్యాడు. ఈ వీర ప్రేమికుడి గురించి తెలిస్తే అవాక్కు అవ్వాల్సిందే. ఉత్తరప్రదేశ్ లోని అలీగఢ్ కు చెందిన 30 ఏళ్ల బాదల్ బాబుకు పాకిస్థాన్ లోని పంజాబ్ ప్రాంతానికి చెందిన మహిళ ఫేస్ బుక్ లో పరిచయమైంది. అది కాస్తా ప్రేమగా మారింది దీంతో.. ప్రేయసిని కలిసేందుకు భారీ ప్లాన్ వేశాడు. అక్రమంగా దేశ సరిహద్దుల్ని దాటేసి.. పాకిస్థాన్ కు వెళ్లాడు. అక్కడ ప్రేయసిని కలిసినప్పటికి.. పాక్ పోలీసులకు చిక్కాడు. దీంతో.. అతడ్ని కోర్టు ఎదుట హాజరుపర్చగా.. పద్నాలుగు రోజులు జైలుశిక్ష విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు అయితే.. బాదల్ బాబుకు ఇలా పాకిస్థాన్ లోని ప్రేయసిని కలుసుకోవటానికి అక్రమ మార్గాన్ని ఎంచుకోవటం కొత్తేం కాదు. గతంలో రెండుసార్లు ఇలానే వెళ్లి ప్రేయసిని కలవకుండానే దొరికిపోయాడు. తాజాగా మాత్రం ప్రేయసిని కలవలిగాడు. కాకుంటే అక్కడి పోలీసులకు బహుద్దీన్ పట్టణంలో దొరికిపోయాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని జైలుక తరలించారు. ఇదంతా డిసెంబరు 27న జరగ్గా.. కాస్త ఆలస్యంగా ఈ వ్యవహారం వెలుగు చూసింది. బాదల్ బాబు అక్రమ ప్రవేశంపై పాక్ పోలీసులు మరింత లోతుగా ఆరా తీస్తున్నట్లుగా తెలుస్తోంది. నిజంగానే ప్రేయసి కోసమే పాక్ కు వచ్చాడా?. ఇంకేమైనా కారణం ఉందా?. అన్న అంశంతో పాటు.. సరిహద్దుల్ని ఎలా దాటాడు? అతడికి సహకారం ఎవరు ఇచ్చారు? అన్న అంశాల మీదా విచారణ జరుపుతున్నట్లుగా తెలుస్తోంది.

# నూతన సంవత్సరం సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం



తిరుమల : కొత్త సంవత్సరం ప్రారంభం సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వీఐపీలు భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు వచ్చే అవకాశమున్నందున అందుకు అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా నిన్న స్వామివారిని 62,495 మంది భక్తులు దర్శించుకోగా 19,298 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారి దర్శనానికి భక్తులు రెండు కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.80 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.అమరావతిలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్భించిన ఈవోఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి సమీపంలోని వెంకటపాలెం వద్ద ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీ ఈవో జె.శ్యామల రావు సందర్శించారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించి నిలిచిపోయిన అభివృద్ధి పనులను, నిర్మాణానికి సంబంధించిన వివరాలను, ఆలయంలో రోజువారి జరుగుతున్న కైంకర్యాలను, అన్నదాన వివరాలను ఈవోకు అధికారులు వివరించారు.టీటీడీ సిబ్బందికి అవసరమైన క్వార్టర్స్ , అన్నదానానికి అవసరమైన భవనాలు, భక్తులు వేచియుండేందుకు హాల్, స్వామివారి వాహనాల కోసం వాహనమండపం, ఆహ్లాదకరంగా గార్డెనింగ్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# హమాస్ కమాండర్ అబ్దల్ హాదీ సబాను హతమార్చిన ఇజ్రాయెల్..




ఇజ్రాయెల్ హమాస్ మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూనే ఉంది. తాజాగా అక్టోబర్ 7 నాటి దాడుల కీలక సూత్రధారి అబ్దల్ హదీ సబాను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఖాన్ యూనిస్‌లోని మానవతా సాయం పొందుతున్న అబ్దల్ హదీ.. ఇటీవల జరిపిన డ్రోన్ దాడుల్లో మృతి చెందినట్లు తెలిపింది. అబ్దల్ అనేక ఉగ్రవాద దాడులకు నాయకత్వం వహించారని, అక్టోబర్ 7 నాటి దాడులకు కారకులైన వారిని తుద ముట్టించేందుకు తమ ఆపరేషన్ కొనసాగుతోందని ఇజ్రాయెల్ సైన్యం స్పష్టం చేసింది.

గతేడాది జనవరిలో హమాస్ నాయకుడు సలేహ్ అరౌరీని తామే హతమార్చామని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. లెబనాన్‌పై జరిగిన దాడుల్లో హమాస్ డిప్యూటీ పొలిటికల్ హెడ్, మిలిటెంట్ వింగ్ వ్యవస్థాపకులు అరౌరీతో సహా మరో ఐదుగురు హతమయ్యారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి పాల్పడడంతో సుమారు 1200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని బంధించి గాజాకి తీసుకెళ్లింది. ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. పలు ఘటనల్లో మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 45,541 మంది మృతి చెందారు. 1,08,338 మందికి గాయాలయ్యాయని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

# ఐటీ రిటర్న్ వేయలేదా? మరో 15 రోజులు చాన్స్

పేయర్స్ కి ఆదాయ పన్నుశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటివరకు ఐటీ రిటర్న్లు ఫైల్ చేయని వారు మరో 15 రోజుల్లోగా రిటర్న్లు వేయొచ్చని ప్రకటించింది. డిసెంబర్ 31తో గడువు ముగుస్తుండగా, కేంద్రం ప్రకటనతో జనవరి 15 వరకు ఐటీఆర్ ఫైల్ చేయొచ్చని అధికారులు ప్రకటించారు.ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేసేందుకు జనవరి 15 వరకు గడువు పెంచుతూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఉత్తర్వులు జారీ చేసింది. బిలేటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ ఫైల్ చేయడానికి గడువు పెంచుతూ కీలక ప్రకటన చేసింది. నిజానికి ఐటీఆర్ ఫైలింగ్ గడువు 2024 డిసెంబర్ 31. అయితే ఈ గడువును ఆదాయ పన్నుశాఖ 2025 జనవరి 15 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పొడిగింపు పన్ను చెల్లింపుదారులు వారి ఫైలింగులను పూర్తి చేయడానికి లేదా సవరించడానికి ఓ అవకాశం అని తెలుస్తోంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 119 ప్రకారం బోర్డు అధికారాలను ఉపయోగించి ఈ మార్పు చేసింది. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు వాస్తవానికి ఏటా ఐటీ రిటర్న్లు ఫైల్ చేయడానికి జులై 31వ తేదీ వరకు మాత్రమే గడువు ఉంటుంది. ఆ తేదీలోగా ఐటీఆర్ ఫైల్ చేయకపోతే డిసెంబర్ 31లోగా జరిమానా చెల్లించి రిటర్నులు ఫైల్ చేయొచ్చు. అయితే ఈ గడువును మరో 15 రోజులు పొడిగిస్తూ ఆదాయ పన్నుశాఖ నిర్ణయం తీసుకోవడంతో పన్ను చెల్లింపుదారులకు కొంత ఉపశమనం లభించినట్లైంది. జనవరి 15లోగా ఐటీఆర్ ఫైల్ చేయనివారే కాకుండా ఏదైనా తప్పుతో ఫైల్ చేసిన వారు కూడా తమ పొరపాటును సరిచేసుకునే చాన్స్ ఉంది. సో, ఎవరైనా ఉంటే ఈ 15 రోజుల్లోగా ఐటీఆర్ ఫైల్ చేసేయండి.



# ఉచిత బస్సు మీద ఆసక్తి ఉందా ?



ఇది ఎంతవరకూ అవసరం అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు పథకం ఒకటి. అయితే ఈ పథకం మీద ఇప్పుడు చర్చ అయితే సాగుతోంది. ఇది ఎంతవరకూ అవసరం అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. ఈ పథకం వల్ల నిజంగా లబ్ది కలిగేది ఎవరికి అన్నది కూడా చూస్తున్నారు. ఈ పథకం మహిళలకు మాత్రమే అని ప్రకటించారు. ఇక మహిళలలో చూస్తే కాలేజ్ కి వెళ్ళే విద్యార్ధినులకు వేరే బస్సులు ఉన్నాయి. దాంతో వారు ఈ బస్సుల కోసం చూసేది ఉండదు, ఇక మిగిలిన మహిళకు కూడా నిత్యం తిరిగేది కూడా సిటీలలోనే అని అంటున్నారు. ప్రైవేట్ ఉద్యోగం చేసే మహిళలకు ఈ పథకం కొంత వరకూ ఉపయోగపడుతుంది అని అనుకున్నా వారు కూడా దీని కంటే ఆర్ధిక ప్రయోజనాల మీదనే ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు ఈ పథకం వల్ల ఎక్కువగా బస్సులు కొని మహిళలను అందులో ప్రయాణింపచేస్తే ఆ మేరకు ఆటోలు ఇతర ప్రైవేట్ వాహనదారులు ఇబ్బంది పడతారు. వారు తమ ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని బాధ పడతారు. ఆ విధంగా కూటమి ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని అంటున్నారు. ఇక మహిళలకు ఈ పథకం అంటూ వివక్ష ప్రదర్శిస్తే పురుషులు కూడా ఒకింత అసహనం వ్యక్తం చేసే అవకాశం ఉంది. బస్సులు కూడా పీక్ టైం లోనే ఎక్కువగా ఎక్కే వారు ఉంటారు. ఆ సమయంలో మహిళలకు రిజర్వ్ చేసే బస్సులలో పురుషులు ఎక్కలేరు కాబట్టి వారు తిట్టుకునే అవకాశాలే ఉంటాయని అంటున్నారు గౌతమ్ అదానీ ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఖర్చు చేసే మొత్తం ఏటా మూడు వందల కోట్ల పై దాకా ఉండొచ్చు అని ఒక అంచనా. అయితే ఈ పథకం ఏదో హామీ ఇచ్చామని అమలు చేయడం కంటే కూడా ఎక్కువ సంక్షేమం అందేలా ఇతర పథకాలలో ఏదో ఒక దానిని అమలు చేస్తే బాగుంటుందని దానిని వచ్చే స్పందన వేరుగా ఉంటుందని అంటున్నారు. ఈ పథకం పొరుగు రాష్ట్రాలలో పెద్దగా సక్సెస్ కాలేదని వివాదాలే ఉన్నాయని కూడా అంటున్నారు పైగ భారంగా మారిందన్న చర్చ కూడా ఉంది. మరి కూటమి ప్రభుత్వం దీని మీద వరస అధ్యయనాలు చేస్తోంది. పలు దఫాలుగా అధికారులను కూడా పంపించి నివేదికలను తెచ్చుకుంది. స్విగ్గీలో రికార్డ్ స్థాయి కండోమ్ ఆర్డర్స్ మొదట దసరా నుంచి ఈ పథకం అమలు అన్నారు, తరువాత సంక్రాంతి అన్నారు, ఇపుడు ఉగాది అంటున్నారు దాంతో మొదట్లో ఉన్న ఆసక్తి అయితే ఇపుడు పెద్దగా లేదని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఉగాదికి ఈ పథకం అమలు చేయాలనుకున్నా అది ఎంత మేరకు లబ్ధిదారుల నుంచి అనుకూల స్పందన అందిస్తుందో చూడాలని అంటున్నారు. అంతే కాదు ఈ పథకం వల్ల ఇతర వర్గాలు ప్రభుత్వం మీద అసంతృప్తి పెంచుకోకుండా ఏ విధంగా చర్యలు తీసుకుంటారు అన్న దానిని కూడా పరిశీలించాల్సి ఉందని అంటున్నారు. ఉచిత బస్సు గురించి జనాలలో అయితే పెద్దగా డిమాండ్ అయితే ఇపుడు కనిపించడం లేదని అంటున్నారు

## జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్.. !



వైసీపీ ఇప్పుడు నడిరోడ్డుపైకి చేరింది. నాలుగు రోడ్ల జంక్షన్‌లో నిలబడింది. జీరో నుంచి ప్రస్థానం ప్రారం భించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొన్నా ఆశ్చర్యం లేదు. పార్టీకి ఓటమి ఎదురు కావడం.. ఒక ఎత్తయితే.. దానికి మించిన స్థాయిలో నాయకులు జంప్ చేస్తుండడం మరో పెద్ద విషాదం. బోయీలు పోతే.. పల్లకీని మోసేవారు ఎవరుంటారు? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒక్కరు కాదు.. మందలుగానే పోయారు. పోతున్నారు. ఈ పరిస్థితిని ఆపాలి. ట్రంప్ నకు ఎదురుదెబ్బ.. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు ఇదేసమయంలో పార్టీని పుంజుకునేలా చేయాలి. పార్టీ పరంగా అడుగులు బలంగా పడాలి. ఇది జరగకపోతే.. రాజకీయంగా.. వైసీపీ మరో కమ్యూనిస్టు పార్టీమాదిరిగానో.. కాంగ్రెస్ పార్టీగానో మిగిలిపోతుంది. ఈ నేప థ్యంలో వైసీపీకి తక్షణ అవసరం.. వ్యూహకర్త. ఎన్నికలకు ముందు తర్వాత.. పరిణామాలను గమనిస్తే.. వ్యూహకర్త ఉన్నప్పటికీ... ఆ పరిస్థితి వేరుగా సాగింది. ఎవరికి వారు మేనేజ్ చేయడం.. పార్టీప రంగా అతిగా ఊహించుకోవడం వంటివి.. వైసీపీకి మైనస్ అయ్యాయి. గౌతమ్ అదానీ ఇప్పుడు కావాల్సింది.. అలాంటి వ్యక్తులు.. వ్యూహకర్తలు కాదు. పక్కాగా పార్టీని నడిపించేవారు కావాలి. జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్ అడుగులు వేయాలనిభావిస్తున్నట్టు తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. అంటే .. ఒకరకంగా 2012 నాటి పరిస్థితిని ఆయన ఊహించుకుంటున్నారు. ఆయన చుట్టూ ఇంత పెద్ద కోటరీ లేదు. ఉన్నది పట్టుమని పది నుంచి 50 లోపు నాయకులే. వీరితోనే ఆయన ప్రస్థానం ప్రారంభించారు. ఇప్పుడు కూడా ఇదే పంథాను జగన్ ఎంచుకుంటున్నారు. అప్పటికి ఇప్పటికీ తేడా ఉంది. అసలుపాలన చేయని జగన్ వైపు జనం చూశారు. కానీ.. ఇప్పు డు ఐదేళ్ల పాలన చవిచూశారు. కాబట్టి.. ఆ పాలనలోని లోపాలను సరిచేసుకునే దిశగా జగన్ అడుగులు వేస్తే.. పుంజుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ.. ఒక్క విషయం మాత్రం జగన్ గుర్తు పెట్టుకోవాలి. ఒక్కసారి అధికారం అంటూ దక్కితే.. దానిని ఎన్ని వ్యయ ప్రసాలకు ఓర్చుకునైనా.. నిలబెట్టుకునే మంత్రాంగం ఉండాలి. ఇది ప్రధానంగా రాజకీయాల్లో ఉన్న ఫార్ములా. ప్రధాని మోడీని చూస్తే.. ఇది ఖచ్చితంగా మనకు గోచరిస్తుంది. అలా చేయకపోతే.. జగన్ ఎప్పటికీ కోలుకోలేరనడంలో సందేహం లేదు.

## కడపలో కుదుపులు కాదు.. భూకంపాలే!




వైసీపీకి, మరీ ముఖ్యంగా వైఎస్ కుటుంబానికీ బలమైన జిల్లా ఏదైనా ఉంటే.. అది ఉమ్మడి కడపే. నేడు అది రెండు జిల్లాలుగా ఏర్పడినా (అన్నమయ్య ం వైఎస్సార్) ఇక్కడ వైసీపీ హవాకు కొదవ లేదనే అనుకునే పరిస్థితి ఉండేది. కానీ, ఈ తరహా భరోసా 2024 కుదిపేసింది. 2019లో ఉన్న పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూ వైసీపీ విజయం దక్కించుకుంటే.. ఈ దఫా అది మూడుకు పడిపోయింది. అయితే.. కడప, రాజంపేట పార్లమెంటు స్థానాలను మాత్రం నిలబెట్టుకుంది. ట్రంప్ నకు ఎదురుదెబ్బ.. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు ఇక, ఇప్పుడున్న పరిస్థితి చూస్తే.. 2024లో ఏర్పడిన కుదుపులు .. 2025 నాటికి భూకంపాలను సృష్టించే పరిస్థితికి వచ్చింది. కడప కార్పొరేషన్లో వైసీపీ కుర్చీలు కదలిపోతున్నాయి. ఇప్పటికే 8 మంది పార్టీ మారగా.. మరో 10 మంది ఏ రాత్రికి ఎటు మళ్లుతారో చెప్పలేనంతగా పరిస్థితి దిగజారింది. ఇటీవల పులివెందులలో క్రిస్మస్‌వేడుకలకు జగన్ హాజరైనప్పుడు.. ఇదే పరిస్థితి ఉందని స్పష్టంగా తెలిసింది. కొన్నాళ్ల కిందట ఎదురేగి వచ్చిన అభిమానులు ఈ సారి పలచపడ్డారు. గౌతమ్ అదానీ కొన్నాళ్ల కిందట.. జగన్ వస్తున్నాడంటే.. చూచాయగా ఆయన కంట్లో పడితే చాలనుకున్న నాయకులు.. ఆయన ముందు నిలబడి.. తమ బకాయిల సంగతేంటని వైసీపీ హయాంలో చేసిన పనులకు సంబంధించి నిలదీసే పరిస్థితి వచ్చింది. మరీ ముఖ్యంగా పిల్ల నాయకులు పెద్ద కేకలే పెట్టారు. ఇది రాజకీయంగా వైసీపీకి కుదుపులు కాదు.. భూకంపమే సృష్టించేందుకు రెడీగా ఉన్న పరిణామంగా పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇక, కీలక నాయకులు కూడా.. పార్టీకి దూరంగా ఉంటున్నారు. రికార్డ్ స్థాయి కండోమ్ ఆర్డర్స్ అదేసమయంలో వివేకానందరెడ్డి హత్య అనంతరం కుటుంబాన్ని ఏకం చేసుకునే ప్రయత్నం చేసినా.. కొందరు మాత్రమే ఇటీవల జగన్‌కు మద్దతు పలికారు. మరికొందరు ఇంకా దూరంగానే ఉన్నారు. షర్మిల దూకుడు.. టీడీపీ నేతల వ్యూహాలతో వైసీపీ నేతలు దూరమవుతున్నారు. ఇంకోవైపు.. బీటెక్ రవి ఇక్కడే తిష్ఠవేసి.. అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. పులివెందులకు నీటిని పారించడం ద్వారా.. ఓటు బ్యాంకును కొల్లగొట్టే ప్రయత్నాల్లో టీడీపీ నేతలు ఉన్నారు. వెరసి.. 2025లో కడపలో వైసీపీ ప్రభావం నామమాత్రంగా మారినా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతుండడం గమనార్హం.

## సంపద బదులు..అప్పులు సృష్టిస్తున్నారు : ట్వీటర్‌లో కూటమిపై వైసీపీ ఆరోపణ



అమరావతి : ఏపీలో సంపదను సృష్టించి పేదవారికి పంచిపెడుతామని కూటమి ఇచ్చిన హామీపై వైసీపీ తీవ్ర విమర్శలు చేసింది. ఆరునెలల క్రితం చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టి సంపద బదులు అప్పులు మాత్రం సృష్టిస్తున్నారని ట్విటర్‌లో వైసీపీ ఆరోపించింది. ప్రతివారం అప్పు తెస్తే తప్ప పూట గడవని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని మండిపడింది.ఎడా పెడా అప్పులు చేస్తూ డబ్బును తమకు లాభం కలిగించే పనులకోసం మళ్లిస్తున్నారని, బాబును నమ్మి మోసంపోవడం ప్రజలకు ఇది నాలుగోసారని ఎద్దేవా చేసింది. అన్ని పథకాలనూ మింగేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ కొండ చిలువలా సైలెంట్ గా ఉంటున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు కోట్లకు పడగలెత్తి ప్రజలను రోడ్డున పడేశారని ఆరోపించారు. ఆరు నెలలు గడిచిపోయాయి. సూపర్ సిక్స్ లో ఏ పథకం జాడలేదని వైసీపీ విమర్శించింది. విద్యాసంస్కరణల పేరుతో పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్యను దూరం చేస్తుందని మండిపడింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ఎత్తేస్తూ తెలుగు మీడియంలోనే బోధన కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడం పేద పిల్లల పాలిట అశనిపాతంలా మారిందని వైసీపీ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం వల్ల ఇక డబ్బున్నోళ్లకే వైద్య విద్య అందుతుందని, పేదింటి బిడ్డలు డాక్టర్లు కాకుండా కుట్ర చేస్తుందని ఆరోపించింది.


## ఫుల్లుగా తాగి కరెంటు తీగలపై పడుకున్న మందుబాబు.. 31 దావత్ అంటే ఆ మాత్రం ఉండాల్సిందే!



పీకలదాకా తాగిన తర్వాత మందుబాబులు వేసే చిందులు అన్నీ ఇన్నీ కావు.. వాళ్లు చేసే చేష్టలు నభూతో న భవిష్యత్తు అనిపించేలా ఉంటాయి. న్యూఇయర్ వేళ ఓ మందుబాబు చేసిన పని కూడా ఇప్పుడు అలాగే ఉంది. డిసెంబర్ 31కి దావత్ అని ఫుల్లుగా తాగిన ఓ మందుబాబు ఏకంగా పోల్ ఎక్కి కరెంటు తీగలపైనే పడుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎం.సింగపురంలో మంగళవారం నాడు ఓ మందుబాబు హల్‌చల్ చేశాడు. డిసెంబర్ 31అని పొద్దున్నే తాగేశాడు. అయినా చాలకపోవడంతో మందుకు డబ్బు కావాలని ఇంటికెళ్లి వాళ్ల అమ్మను అడిగాడు. కానీ ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో కోపంలో బయటకు వెళ్లిన అతను.. దగ్గరలో ఉన్న కరెంటు పోల్ ఎక్కేశాడు. మద్యం మత్తులో అతను విద్యుత్ స్తంభం ఎక్కడం చూసిన పలువురు అతని దగ్గరకు పరిగెత్తారు. కానీ వాళ్ల మాటలేమీ పట్టించుకోకుండా అతను పైకి ఎక్కేశాడు. దీంతో కరెంటు తీగలు ముట్టుకుంటాడేమో అన్న భయంతో స్థానికులు ట్రాన్స్‌ఫార్మర్ ఆపేశాడు.మద్యం మత్తులో కరెంటు పోల్ ఎక్కిన ఆ మందుబాబు అంతటితో ఆగకుండా కరెంటు తీగలపై కాసేపు విన్యాసాలు చేశాడు. అనంతరం వాటిపైనే పడుకున్నాడు. కరెంటు స్తంభం దిగి రావాలని అతని కుటుంబ సభ్యులు, స్థానికులు ఎంతసేపు అడిగినా పట్టించుకోలేదు. దాదాపు అర గంటపాటు ఆ కరెంటు తీగల మీదనే ఉన్నాడు. చివరకు ఏదోలా బుజ్జగించడంతో మెల్లిగా కిందకు దిగాడు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

అది చూసిన స్థానికులు

## అదనంగా రూ. 6 వేల కోట్లు.. భారీగా టోల్ ట్యాక్స్ వసూళ్లు





దేశంలో టోల్ గేట్ల ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. గత ఏడాది కంటే అదనంగా రూ. 6 వేల కోట్లు సమకూరినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. 2023 డిసెంబర్ 31 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న టోల్ గేట్ల ద్వారా రూ.62,293.4 కోట్లు వసూలైతే 2024 డిసెంబర్ 31 నాటికి ఈ మొత్తం రూ.68,037.60 కోట్లకు చేరింది. అంటే ఒక్క ఏడాదిలో దాదాపు రూ. 6 వేల కోట్లు అదనపు ఆదాయం వచ్చింది. దేశంలో మొత్తం 1040 టోల్ గేట్లు ఉన్నాయి. సుమారు 46,884 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులపై ఈ టోల్ గేట్లను ఏర్పాటు చేశారు. ఫాస్ట్ ట్యాగ్ ద్వారా వాహనాల నుంచి ఈ టోల్ గేట్లలో ట్యాక్స్ వసూలు చేస్తుంటారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది అదనంగా 4,289 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించి 94 టోల్ గేట్లు ఏర్పాటు చేశారు. దీంతో టోల్ ఆదాయం కూడా బాగా పెరిగింది. గత ఏడాది రోజుకు సగటున రూ.170.66 కోట్లు వసూలైతే, ఈ ఏడాది ఆ మొత్తం సగటున రూ.191.14 కోట్లకు చేరింది. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు ఫాస్ట్ ట్యాగ్ విధానం అమలులోకి తెచ్చిన తర్వాత ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్న నుంచి ప్రభుత్వానికి భారీగా ఆదాయం పెరుగుతోంది. అదేసమయంలో పన్ను ఎగవేతలు కూడా తగ్గిపోయాయి. రహదారులపై వాహనాలు గంటలకొద్దీ వేచిచూడాల్సిన అవసరం లేకపోయింది. రవాణా మెరుగు అవ్వడంతో పర్యాటక రంగం, దాని అనుబంధ రంగాలు బాగా అభివృద్ధి చెందాయి.

## వైజాగ్ సెంట్రల్ జైల్లో కలకలం.. మొబైల్ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టిన ఖైదీలు!



వైజాగ్ సెంట్రల్ జైల్లో మొబైల్ ఫోన్లు దొరకడం ఏపీ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా పెన్నా బ్యారక్ సమీపంలో పోలీసులకు నాలుగు అడుగుల లోతులో పాతిపెట్టిన ఓ ప్యాకెట్ కనిపించింది. పెన్నా బ్యారక్ సమీపంలోని పూల కుండీల వద్ద భూమిలో 4 అడుగుల లోతులో ఈ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టారు. వాటిపై రెండు రాళ్లు కప్పి పైన పూల కుండీని పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని పరిశీలించగా అందులో రెండు సెల్‌ఫోన్లు, ఒక పవర్ బ్యాంక్, రెండు చార్జింగ్ వైర్లు, ఫోన్ బ్యాటరీ కనిపించాయి.సెల్‌ఫోన్లు దొరకడంతో పోలీసులు అప్రమత్తమై వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్‌ఫోన్లలో సిమ్ కార్డులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ విషయం తెలియగానే వైజాగ్ సీపీ శంఖబ్రత బాగ్చీ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సిమ్ కార్డులు దొరికన పెన్నా బ్యారక్‌లో రౌడీ షీటర్ హేమంత్ కుమార్ ఉన్నట్లుగా తెలుస్తోంది.విశాఖ సెంట్రల్ జైలు వివాదాలపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. సెంట్రల్ జైల్లో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వ్యవస్థలు ఏ స్థాయిలో నిర్వీర్యమయ్యాయో అర్థమవుతోందని అన్నారు. జైల్లో గంజాయి, సెల్‌ఫోన్ల ఘటనపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

## మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ



చేర్యాల, జనవరి 2: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 20వేల మందికి పైగా భక్తులు కొమురవెల్లికి తరలివచ్చినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సైతం చేర్యాల, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, జనగామ, బచ్చన్నపేట, కరీంనగర్ తదితరల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు.

కాగా, ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకునే భక్తులు వేకువజామునే మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. కోనేటిలో పవిత్ర స్నానం ఆచరించి, నేరుగా స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారిని దర్శించుకుని కోరికలు తీర్చాలని వేడుకున్నారు. మరికొంత మంది భక్తులు అర్చన, ప్రత్యేక పూజలు, కేశఖండన, నజరు, మహామండపం, చిలుక పట్నం, బోనం, టెంకాయలు, హుండీలలో కానుకలు వేసి మొక్కులు తీర్చుకున్నారు . గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

# ఒక్క సిగరెట్‌తో 20 నిమిషాల ఆయుష్షు ఖతం..!



మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినా తాగే వారు మానడం లేదు, కొత్తగా ఎంతో మంది తాగడం ప్రారంభిస్తున్నారు. మద్యం బాటిల్స్‌పై సిగరెట్ ప్యాకెట్స్ పై వార్నింగ్ సింబల్స్ పెట్టినా, ఫోటోలు ముద్రించిన తాగడం మాత్రం ఆపడం లేదు. క్యాన్సర్‌కి కారణం అయిన ధూమపానంకి యువత బలి అవుతున్నారు. సిగరెట్ తాగే అలవాటు ఉన్న వారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కుటుంబాలు ఛిద్రం చేస్తున్నారు. యువతలో మార్పు తీసుకు వచ్చేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం 'ఆలివ్'తో అలుపెరుగని శృంగారం! సిగరెట్ వల్ల ఎంతటి ప్రమాదం ఉ ందో ఇప్పటికే ఎన్నో ప్రయోగాల ద్వారా నిరూపితం అయ్యింది. ఎన్నో రకాలుగా నిరూపించి మరీ చెప్పినా తాగడం మాత్రం ఆపడం లేదు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ లండన్ షాకింగ్ సర్వే ఫలితాన్ని వెల్లడించింది. చాలా ఏళ్లుగా కొనసాగుతున్న ఈ ప్రయోగ ఫలితాన్ని గురించి యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసింది. ఆ ప్రయోగ ఫలితంను బట్టి ఒక్క సిగరెట్‌ను తాగితే పురుషుల్లో 17 నిమిషాల ఆయుష్షు, స్త్రీలల్లో 22 నిమిషాల ఆయుషు తగ్గుతుంది. సగటును ఒక్క సిగరెట్ తాగితే మనిషి ఆయుషు 20 నిమిషాలు ఖతం అంటూ సదరు రిపోర్ట్‌లో పేర్కొనడం జరిగింది. ఆషామాషీగా చేసిన సర్వే కాదు, కొన్ని వేల మందిని పరిశీలించిన తర్వాత, వందల మంది వైద్యులను సంప్రదించిన తర్వాత ఈ రిపోర్ట్‌ను తయారు చేశారు. ఒక్క సిగరెట్ తాగితే ఏం అవుతుంది అనుకుంటే కచ్చితంగా చాలా పెద్ద నష్టం భవిష్యత్తులో జరుగుతుందని ఈ సర్వే ఫలితాన్ని బట్టి అర్థం అవుతుంది. ప్రతి సిగరెట్ తాగే వారికి ఈ రిపోర్ట్ చెంప పెట్టులా పని చేయాల్సిన అవసరం ఉంది. వారి కుటుంబాల గురించి పట్టించుకోకుండా, వారి కోసమే జీవితం సాగించే వారి గురించి పట్టించుకోకుండా తాము అలాగే సిగరెట్ తాగుతాం అనుకునే వారు ఇకపై అయినా జాగ్రత్త పడితే మంచింది. లేదంటే సొంత వారికి లేకుండా పోతారు. కుటుంబ సభ్యులతో ఉన్న సమయంలో సిగరెట్ తాగడం అనేది మరింత చేటును కలిగిస్తుంది. పీల్చి వదిలిన పొగ అనేది ఇతరులు పీల్చడం ద్వారా సగం సిగరెట్ తాగినట్లు అంటూ ఆ మధ్య ఒక సర్వే రిపోర్ట్ చెప్పింది. కనుక అవతలి వారు సిగరెట్ తాగకున్నా పక్కన ఉంటే కనీసం 10 నిమిషాల ఆయుష్షు తగ్గినట్లే. కనుక మీ జీవితాలను నాశనం చేయడంతో పాటు మీ కుటుంబ సభ్యుల జీవితాలను నాశనం చేయకుండా ఉండాలి అంటే ఇంట్ల సిగరెట్ తాగొద్దు, వీలైతే పూర్తిగా సిగరెట్‌ను మానేయడం మంచిది అనే అభిప్రాయంను చాలా మంది ప్రముఖులు వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని రకాలుగా ప్రచారం చేసినా, కోట్ల రూపాయలు ఖర్చు చేసి హెచ్చరించినా సిగరెట్ తాగే వారు మానేయడం లేదు.

## బీచ్‌లోని ఇసుకలో కూరుకుపోయిన లగ్జరీ కారు.. బయటకు లాగిన ఎడ్ల బండి




ముంబై: ఖరీదైన లగ్జరీ రేస్ కారు బీచ్‌లోని ఇసుకలో కూరుకుపోయింది. దానిని బయటకు తీసేందుకు కొందరు ప్రయత్నించి విఫలమయ్యారు. చివరకు ఎడ్ల బండి సహాయంతో ఆ కారును బయటకు లాగారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముంబైకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఫెరారీ కారులో రాయ్‌గఢ్‌లోని రెవ్‌దండా బీచ్‌కు చేరుకున్నారు. అయితే ఆ బీచ్‌లోని ఇసుకలో ఫెరారీ కారు టైర్లు కూరుకుపోయాయి. దీంతో ఆ కారు అక్కడ చిక్కుకుని ముందుకు కదలలేదు.కాగా, లగ్జరీ కారును తోసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించి విఫలమయ్యారు. ఇంతలో ఒక ఎడ్ల బండి అటుగా వెళ్లడాని కారు యజమాని గమనించాడు. ఎడ్ల బండి యజమాని వద్దకు వెళ్లి సహాయం కోరాడు. ఈ నేపథ్యంలో ఖరీదైన ఫెరారీ కారుకు తాడు కట్టారు. ఇసుకలో చిక్కుకున్న దానిని ఎద్దుల బలంతో బయటకు లాగారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## గురుకుల విద్యాలయాల్లో మృత్యుఘోష..

ఖమ్మం, జనవరి 2: తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో మరణమృదంగం మోగుతోంది. ఇప్పటికే పలువురు విద్యార్థులు పాముకాట్లు, కలుషిత ఆహారం వల్ల బలైతే.. తాజాగా మరో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని తనువు చాలించారు. ఒకరు కళాశాలలోనే ఉరి వేసుకోగా, మరోచోట ఎలుకల మందుతాగి ప్రాణాలు విడిచాడు. ఖమ్మం జిల్లాలో వేరువేరు గరుకులాల్లో ఈ దారుణ సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన మాడుగుల సాయివర్ధన్ (17) మధిర మండలం కృష్ణాపురం సోషల్ వెల్ఫేర్ బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వెళ్లిన సాయివర్ధన్.. సోమవారం మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చాడు. తోటి విద్యార్థులతో రాత్రి 10 గంటల వరకు కలిసే ఉన్నాడు. అర్ధరాత్రి సమయంలో అందరూ నిద్రపోయిన తర్వాత హాస్టల్ పైఅంతస్తులోకి వెళ్లి చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం తెల్లవారుజామున హాస్టల్ సిబ్బంది గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చింతగుర్తికి చెందిన కుక్కల భార్గవ్ (17) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఎస్సీ గురుకుల కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవుల నిమిత్తం ఇంటికి వచ్చిన భార్గవ్‌ను తిరిగి హాస్టల్‌కు వెళ్లాలని తల్లిదండ్రులు మందలించారు.

# కిక్కూ...మొక్కూ..లక్కూ...!

అన్నీ తన చేతిలో ఉంచుకుని ప్రకృతి నుంచి ఏదేదో ఎంతెంతో ఆశిస్తాడు. కాలం వైపు దాని బాహ్య రూపంగా తాను ఏర్పాటు చేసుకున్న క్యాలెండర్ వైపు ఆశగా చూస్తాడు. అంకెల గారడితో జీవితం గాడితో పడుతుందని భ్రమిస్తాడు. కాలం నిరంతర ప్రవాహం లాంటిది. దానికి కొత్త పాత అన్నది లేదు. దానికి విభజన కూడా లేదు. కాలం అఖండం. దాని ముందు మనిషి గడ్డి పోచ కూడా కాడు. అందుకని తనకు అనుకూలంగా కాలాన్ని ముక్కలు చేసి ఆశల రెక్కలు తొడిగి మరీ ఏటేటా మొక్కులు చెల్లిస్తూ ఉంటాడు. నిన్న పాతది రోతది అవుతుంది. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు రేపు రూపు తెలియదు కాబట్టి బాగుంటుంది. ఇదే గుడ్డి నమ్మకం. దాంతోనే కొత్త ఏడాది అంటూ లెక్కలేని మోజుతో మిక్కిలిగా ప్రేమిస్తూ పోతాడు. కొత్త ఏడాదిలో నిండుగా పన్నెండు నెలలు ఉంటాయి కాబట్టి ఏదో ఒక రోజు తన జాతకం తిరగబడక మానకపోతుందా అన్న అమాయకమైన ఆరాటంతో ఆర్భాటం చేస్తూ పోతాడు. కొత్త ఏడాదికి సుస్వాగతం అంటూ బార్లలో కనబడిన దార్లలో మద్యం ఏరులలో తడుస్తూ పోతాడు. ఆ కిక్కులో టిక్కు టిక్కుమనే గడియారం లెక్కలు కూడా తెలియనంతగా మత్తుగా గమ్మత్తుగా సొమ్మసిల్లుతూ వచ్చే కాలమంతా తనదే అని మురిసిపోతాడు. గంటలు పని చేస్తే



పెళ్లాం పారిపోతుంది!– గౌతమ్ అదానీ రాత్రల్లా కొలమానాలు లేని తీరుతో బార్లా తాగేసి ఒళ్ళంత తుళ్ళింతగా చేసుకుని పరవశమైపోతాడు. తన వశం తాను కాకుండా పోతాడు. రాత్రంతా ఇదే డ్యూటీ చేసినా తెల్లారేసరికి మాత్రం ఎక్కడ లేని భక్తీ వేదాంతం వచ్చి పడుతుంది. రాత్రి రక్తిలో చేసిన రాద్ధాంతం అంతా పక్కన పెట్టేసి తూచ్ అనుకుంటూ గుళ్ళూ గోపురాలు వెతుక్కుంటూ అక్కడ కనబడిన దేవుళ్ళందరికీ కడు భక్తిగా మొక్కులు మొక్కుతాడు. లక్కు ఎక్కడైనా చిక్కకపోతుందా అని దైవారాధనలోనే పగలల్లా పరితపించేస్తాడు. ఇలా రాత్రి రక్తి, పొద్దున భక్తితో న్యూ ఇయర్ కి భలే తమాషాగా వెల్ కమ్ చెబుతాడు. తన ఒంట్లో సత్తువను పర్సులో సొమ్ముని కూడా ఒకే ఒక్క రోజు కోసం ఖర్చు రాసేసి మరీ అక్కడికి తానేదో ఘనకార్యం చేసినట్లుగా కొత్త ఏడాది మొదటి రోజున రాజులా వెలిగిపోతాడు. స్విగ్గీలో రికార్డ్ స్థాయి కండోమ్ ఆర్డర్స్ ఆ కిక్కూ ఈ మొక్కూ అన్నీ లెక్క తేలాక రెండవ రోజు కాలెండర్ తో గిర్రున తిరిగాక కానీ అసలు చిక్కు ఏంటో అర్థం కాదు. కొత్త ఏడాది వచ్చినా పాత బతుకు పాత జీవితం అన్నీ రోతగా కనిపిస్తూంటే విరక్తిగా మారి చేయాల్సిన తన డ్యూటీలోకి భారంగా అడుగులు వేస్తాడు. మళ్లీ మూడు వందల అరవై నాలుగు రోజులను లెక్క బెట్టుకుంటూ కొత్త ఏడాది కోసం వేచి చూస్తూ బతుకు దిగులుగా వెళ్ళదీస్తాడు. ఇలా దివారాత్రాలు ఎన్ని కష్టపడినా ఎన్ని కొత్త ఏడాదులు వచ్చినా తనకు అందని కాలం ఏ మహిమా చేయదని తాను రెక్కలు తొడిగిన కాలెండర్ గోడ మీద నుంచి చోద్యం చూస్తూ అలాగే వెర్రి నవ్వు నవ్వుతుందని అర్థం అయ్యేసరికి జీవితం ఎక్కడికో పోతుంది. అయినా కొత్త మోజూ పోదూ ఈ ఆశల ఆరాటాలు పోరాటాలు ఎప్పటికీ ఆగేవి కావు. ఎందుకంటే కాల ప్రవాహంలో కొట్టుకుపోవడం తెలిసిన సగటు జీవి కథ ఇంతే. కాలాన్ని నిలువరించి తాను అనుకున్న లక్ష్యాన్ని వరించిన వారికి ఏ క్యాలెండర్ తోనూ పని లేదు, ఏ కొత్త అనుభూతులతోనూ అసలు అవసరం లేనే లేదు. ఇదే వెనకటి కాలం వచ్చే కాలం కూడా చెప్పే పరమ సత్యం

# అంటార్కిటికాపై రష్యా కన్ను

న్యూయార్క్, : మంచు ఖండం అంటార్కిటికాపై రష్యా కన్నేసింది. అక్కడ నిక్షిప్తమై ఉన్న అపారమైన చమురు నిక్షేపాలను వెలికితీసి అంతర్జాతీయంగా తిరుగులేని శక్తిగా ఎదగాలని భావిస్తున్నది. ఇందుకోసం ఇప్పటికే ప్రయత్నాలను ప్రారంభించింది. రష్యా చర్యల పట్ల ప్రపంచవ్యాప్తంగా పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రష్యా ప్రయత్నాలు ప్రపంచ దేశాల మధ్య వివాదానికీ కారణమయ్యే ప్రమాదం ఉంది. అంటార్కిటికాలో దాదాపు 51 వేల కోట్ల బ్యారెల్ల చమురు నిక్షేపాలు ఉన్నాయని రష్యా జియాలజిస్టులు ఇప్పటికే గుర్తించారు. అయితే, చమురు నిక్షేపాలు గుర్తించిన ప్రాంతం తమదని యూకే ప్రకటించింది. యూకేతో పాటు రష్యా, చిలీ, అర్జెంటీనా వంటి ఏడు దేశాలు అంటార్కిటికాలో తమ భూభాగాలు ఉన్నాయని చెప్తున్నాయి. దీంతో ఇక్కడ చమురును వెలికితీసేందుకు రష్యా చేసే ప్రయత్నాలు ఈ దేశాల మధ్య వివాదంగా మారే అవకాశం ఉంది.చమురు రంగంలో శక్తిగా ఎదగాలనే..ఒకవేళ ఈ చమురు నిక్షేపాలను కనుక వెలికితీస్తే ఒపెక్ దేశాలను దాటి చమురు రంగంలో ప్రధాన శక్తిగా రష్యా ఎదిగే అవకాశముంది. అంటార్కిటికాలో అపారమైన వనరులు



ఉన్న నేపథ్యంలో ఈ ఖండాన్ని రక్షించేందుకు 1959లోనే అంటార్కిటిక్ ట్రీటి పేరుతో ఒప్పందం జరిగినప్పటికీ రష్యా పాటిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రపంచంలో మానవ మనుగడ తక్కువగా ఉన్న ఖండం అంటార్కిటికా.అయితే, మిగతా ప్రపంచంలో జరుగుతున్న పర్యావరణానికి హాని కలిగించే చర్యల వల్ల ఇప్పటికే అంటార్కిటికాకు ముప్పు వాటిల్లుతున్నది. ఇక్కడి మంచు వేగంగా కరిగి సముద్ర మట్టం పెరుగుతున్నది. ఇప్పుడు ఏకంగా అంటార్కిటికా నుంచి చమురు వెలికితీయాలనే రష్యా ప్రయత్నాలు ఈ ఖండానికి మరింత నష్టం చేస్తాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇది చివరకు యావత్ ప్రపంచానికే నష్టం చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.చంద్రుడిపై మైనింగ్‌తో భూమికి ముప్పుచందమామపై కాలు పెట్టాలని కొన్ని దేశాలు ప్రయత్నిస్తుండగా, ఇంకొన్ని దేశాలు ఏకంగా చంద్రుడిపై మైనింగ్ అవకాశాలను అన్వేషిస్తున్నాయి. చంద్రుడిలో అనేక అరుదైన ఖనిజాలు నిక్షిప్తమై ఉ న్నాయని శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు. అన్ని అనుకున్నట్టు జరిగితే ఈ దశాబ్దం చివరి కల్లా చంద్రుడిపై మైనింగ్ కార్యకలాపాలను ప్రారంభించాలని పలు దేశాలు, ప్రైవేటు కంపెనీలు భావిస్తున్నాయనే చర్చ జరుగుతున్నది.ఈ ప్రయత్నాలపై శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రుడిపై మైనింగ్ చేయడం వల్ల భారీగా దుమ్ము రేగుతుంది. ఈ దుమ్మును నెమ్మదించే వాతావరణం చంద్రుడిపై లేనందున చాలా దూరం ప్రయాణించే ప్రమాదం ఉందని, తద్వారా అంతరిక్ష ప్రయోగాలకు ముప్పుగా మారొచ్చనే శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూమిపై పర్యావరణ వ్యవస్థలు, అలలు, జీవ మనుగడను దెబ్బతీస్తుందని హెచ్చరిస్తున్నారు.

## దివ్యాంగులకు రాజ్యాధికారం వాటా దక్కాల్సిందే..

**ఆదిలీల ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి శ్రీ వాణి చందేల్**

హైదరాబాద్ జనవరి2: రాజ్యాధికారానికి దివ్యాంగులు అర్హులే నని రాజ్యాధికారం లో దివ్యాంగులు పాలుపంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక వేత్త ఆదిలీల ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి శ్రీ వాణి చందేల్ అన్నారు. వరల్డ్ డిసబుల్ డే పురస్కరించుకొని దివ్యాంగులకు రాజ్యాధికారం అనే నినాదాంతో ఐపిసి దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో అబిడ్స్ లోని సూర్యలోక్ కాంప్లెక్స్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ లో జరిగిన కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగులు అనగానే సమాజం లో చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వారుకూడా దీవుడు సృష్టించిన బిడ్డలేనని, సమాజంలో మనతో కలిసి మెలిసి ఉంటున్న వారికి గౌరవం ఇవ్వవలసిన బాద్యత తోటివారిగ బాద్యత అన్నారు.వారిలీ అంద వైకల్యం ఉండవచ్చు గాని తెలివితేటల్లో అందరికన్నా ఒకడుగు ముందే ఉంటారన్నారు. దివ్యాంగులు దివ్యాంగులమని బాదప్ళిఆడకుండా ఆత్మస్థైర్యం తో అందరితో సమానంగా ముందుకు రావాలని పిలుపళిఉనిచ్చారు. అలాంటప్పుడే దివ్యాంగులు అభివృద్ధి పాఠం లో ముందుకు వేల్లగాలరన్నారు. ఈ సందర్భంగా ఐపిసి దివ్యాంగుల విభాగం జాతీయ అధ్యక్షురాలు శివలెంక ఉదయలక్ష్మి,జాతీయ అధ్యక్షులు శ్రీదర్, చిత్ర , అల్లాజీ,నవీన తదితరులు శ్రీ వాణి చందేల్ ను ఘనంగా సన్మానించారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



రామంతాపూర్,జనవరి 2 : మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఉ ప్పల్ భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల్‌లో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీమన్నారు. భారత్ యువజన సంఘం మొదటి నుంచి అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారన్నారని ప్రశంసించారుభవిష్యల్ కూడా సేవా కార్యాకార్యక్రమాలు కొనసాగించాలిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, యువజన సంఘం నేతలు దుబ్బ నర్సింహారెడ్డి, అర్జున్ కార్పొరేటర్లు ప్రభుదాసు, గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక కర్మాగారం నుంచి గ్యాస్ లీక్.. భయాందోళన చెందిన స్థానికులు

జైపూర్ ఎ పారిశ్రామిక కర్మాగారం నుంచి గ్యాస్ లీక్ అయ్యింది. దీంతో ఆ ప్రాంతమంతా దట్టంగా పొగలు వ్యాపించాయి. ఇది చూసి స్థానిక ప్రజలు భయాందోళన చెందారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్‌ను అదుపుచేశారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. విశ్వకర్మ పారిశ్రామిక ప్రాంతంలోని అజ్మీరా గ్యాస్ ప్లాంట్‌లో మంగళవారం గ్యాస్ లీక్ అయ్యింది. కార్బన్‌డైయాక్సిడ్ గ్యాస్ నిల్వ కోసం రెండు పెద్ద ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. అయితే గ్యాస్ ప్రెజర్ కారణంగా ఒక ట్యాంకర్ వాల్వ్ విరిగిపోయింది. దీంతో కార్బన్‌డైయాక్సిడ్ గ్యాస్ లీక్ అయ్యింది. గ్యాస్ పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయి. ఏం జరుగుతుందో తెలియక స్థానికులు భయాందోళన




చెందారు.కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్లాంట్‌లోని మెయిన్ వాల్వ్‌ను కట్టి గ్యాస్ లీక్‌ను అరికట్టారు. పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తెచ్చారు. అయితే గ్యాస్ లీకేజీ వల్ల ఆ ప్రాంతంలో ఏమీ కనిపించని పరిస్థితి నెలకొన్నదని ఫైర్ సేఫ్టీ అధికారి తెలిపారు.

# అంతా అమరావతికేనా



**విజయవాడ, జనవరి 1, :** మరావతి నిర్మాణానికి మాత్రం అరవై కోట్ల నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్నారు. రాజధాని నిర్మాణం కోసం అప్పులు చేసి మరీ జనవరి నెల నుంచి పనులు ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. సీఆర్డీఏ కు ఇప్పటికే ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల పనులకు సంబంధించి అనుమతిమంజూరు చేశారు. ఈవిషయాన్ని మున్సిపల్ మంత్రి నారాయణ తెలిపారు. మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. జనవరి నెల నుంచి పనులు ప్రారంభం కావాలని చంద్రబాబు అధికారులను ఇప్పటికే ఆదేశించారు.అయితే అమరావతిపై పెట్టిన శ్రద్ధ, ఖర్చుచేస్తున్న నిధులను సంక్షేమం కోసం మాత్రం పెట్టడంలో కూటమి సర్కార్ ఒకింత వెనకడుగు వేస్తుందన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.రాజధాని నిర్మాణం కావాలంటే ఉన్నట్లుండి అభివృద్ధి కాదని, కాలానుగుణంగా అక్కడ పరిస్థితులను బట్టి రాజధాని ప్రాంతం విస్తరిస్తుందన్నఅభిప్రాయం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తుంది. కానీ అదే పనిగా ఒకే పనికి ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి అసెంబ్లీ, సచివాలయం భవనాలను నిర్మించడం, అదీ ఇంత హడావిడిగా చేయడం ఎందుకన్న ప్రశ్నలు నెట్టింట వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ప్రాధాన్యత అంశమేకావచ్చు కానీ, అదే సమయంలో పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు కూడా అంతే అవసరమని చెబుతున్నారు. భారీగా అప్పులను సేకరించి వాటిని రాజధాని ఒక్కదానికే ఖర్చు చేయడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులకు తొలి విడతే ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తే వ్యయం లక్షకోట్లు దాటే అవకాశం లేకపోలేదన్న అనుమానం కలుగుతుంది. రాజధానితో లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పిన చంద్రబాబు లక్ష కోట్లు అప్పులు చేసి మరీ అమరావతికి అందాలను తేవడం అవసరమా? అన్న ప్రశ్నలు కూటమి పార్టీలను ఇబ్బంది పెడుతున్నాయి.టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వస్తే రాజధాని అమరావతికి ప్రాధాన్యత ఇస్తారని అందరూ ఊహించిందే. అయితే అదే సమయంలో ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ హామీలు, ఎన్నికల మ్యానిఫేస్టోను చూసి జనం కూటమి పార్టీల వైపు మొగ్గారు. ఏదైనా సమతుల్యంతో పనులు జరగాలి. ఇటు అభివృద్ధి పనులు, అటు సంక్షేమం సమానంగా జరుపుకుంటూ వెళితే ప్రజల్లో కూడా ఎలాంటి వ్యతిరేకత రాదని, కానీ వేల కోట్ల నిధులు అమరావతిలో కుమ్మరించడంపై సొంత పార్టీ నేతల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. రాజధానిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలు ఉన్నందున, వాటిని మళ్లీ నిర్మించకుండా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పెడితే బాగుంటుందన్న సూచనలు కూడా వెలువడుతున్నాయి. అమరావతి అభివృద్ధి చెందినంత మాత్రాన పోలో మంటూ పెట్టుబడులు వచ్చిపడతాయా? అన్న ప్రశ్నలు కూడా వినపడుతున్నా యి. సొంత పార్టీ క్యాడర్ కూడా ఈ విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్ననిర్ణయాలపై పెదవి విరుస్తుంది. ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి మాటనిలబెట్టుకునే ప్రయత్నం చేయాలి తప్పించి, నిధులన్నీఒకేచోట కుమ్మరించడం ఎంత వరకూ సబబని మరి కొందరు సోషల్ మీడియాలో నేరుగా పార్టీ నేతలను నిలదీస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో సుమారు యాభై ఏళ్ల అనుభవమున్న చంద్రబాబు నాయుడు ప్రజలనాడిని కూడా పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు చేపడితే బాగుంటుందన్న సూచనలు సైకిల్ పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి.

# ఈ ఆహారాలను తినడం వల్ల గ్యాస్ వస్తుంది..



ఒకప్పుడు కేవలం జీర్ణ సమస్య ఉన్నవారికే గ్యాస్ వచ్చేది. కానీ ఇప్పుడు అలా కాదు. శిశువులకు కూడా గ్యాస్ సమస్య వస్తోంది. అంటే ఇది ఎంత ఇబ్బంది పెడుతుందో అర్థమవుతుంది. ప్రస్తుతం చాలా మంది గ్యాస్ ట్రబుల్ తో సతమతం అవుతున్నారు. ఇది ఒక కామన్ సమస్యగా మారిపోయింది. అయితే గ్యాస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఆహారం అనేది ముఖ్య కారణంగా చెప్పవచ్చు. శరీరానికి సరిపడని ఆహారాలను తిన్నప్పుడు అవి సరిగ్గా జీర్ణం అవక గ్యాస్‌ను ఉత్పత్తి చేస్తాయి. దీంతో గ్యాస్ ట్రబుల్ సమస్య మొదలవుతుంది. అలాగే వేళకు భోజనం చేయకపోవడం, తినే పదార్థాల్లో అసమతుల్యత ఉండడం, అతిగా ఆహారం తీసుకోవడం, శీతల పానీయాలు లేదా మద్యం అధికంగా సేవించడం, పొగ తాగడం వంటివన్నీ గ్యాస్ ట్రబుల్ కు కారణమవుతున్నాయి. శారీరక శ్రమ చేయకపోయినా కూడా గ్యాస్ ఏర్పడుతుంది. **బీన్స్, యాపిల్స్, పప్పు దినుసులు..:** బీన్స్, పుట్టగొడుగులు, యాపిల్స్, కొన్ని రకాల పప్పు ధాన్యాలు, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాలు, నూనె పదార్థాలను తినడం వల్ల కొందరికి సహజంగానే గ్యాస్ సమస్య వస్తుంది. ఇలా గనక జరిగితే ఈ పదార్థాలను తినడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. అలాగే పాలు లేదా పాల ఉత్పత్తులు కొందరికి పడవు. వాటిని తీసుకుంటే వెంటనే పొట్టలో గ్యాస్ ఏర్పడుతుంది. ఇలా గనక జరిగితే పాల ఉత్పత్తులను మానేయాల్సి ఉంటుంది. పాలలో లాక్టోస్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఇది సరిగ్గా జీర్ణం అవకపోతే పొట్ట ఉబ్బరం ఏర్పడుతుంది. ఫలితంగా గ్యాస్ వస్తుంది. పాలతోపాటు జున్ను, కోడిగుడ్లు తదితర ఆహారాలు కూడా కొందరికి సరిగగ్గా జీర్ణం కావు. ఇవి తిన్న తరువాత 60 నుంచి 90 నిమిషాల లోపు మీకు బాగా గ్యాస్ వస్తుంటే ఈ పదార్థాలన తినడం మానేయాలని గుర్తుంచుకోండి.

**ఆలుగడ్డలు, మొక్కజొన్న, గోధుమ పిండి..:** పిండి పదార్థాలు అధికం గా ఉండే ఆలుగడ్డలు, మొక్కజొన్న, పిస్తా, గోధుమ పిండి, బ్రెడ్ తదితర ఆహారాలు కొందరికి పడవు. వీటిని తింటే సరిగ్గా జీర్ణం కావు. దీంతో కూడా గ్యాస్ ఏర్పడుతుంది. అదేవిధంగా పీచు అధికం గా ఉండే ఆహారాలను తిన్నా కూడా కొందరికి సరిగ్గా జీర్ణం కాక గ్యాస్ సమస్య వస్తుంది. ముఖ్యంగా బ్రౌన్ రైస్, బీన్స్, ఓట్స్, గోధుమ లు, పలు రకాల పండ్లు, కూరగాయల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం అవక గ్యాస్‌ను కలగజేస్తుంది. కనుక ఈ పదార్థాలతో గ్యాస్ ఏర్పడుతుంటే వెంటనే వీటిని తీసుకోవడం మానేయాలి. లేదంటే సమస్య మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలు ఉంటాయి. **కొవ్వు పదార్థాలు..:** కొవ్వు పదార్థాలు సహజంగానే అందరికీ త్వరగా జీర్ణం కావు. కానీ తరచూ కొవ్వు పదార్థాలను తిన్నప్పుడు సరిగ్గా జీర్ణం అవడం లేదు, గ్యాస్ వస్తుంది అంటే.. ఈ పదార్థాలు పడడం లేదని అర్థం. కనుక ఇలాంటి వారు కొవ్వు పదార్థాలను తీసుకోవడం మానేయాలి. అలాగే ప్రాసెస్ చేయబడిన పాలు, ఇతర ఆహారాలను చాలా మంది నేటి తరుణంలో తింటున్నారు. కానీ ఇవి సరిగ్గా జీర్ణం కావు అనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఇవి కూడా గ్యాస్ సమస్యను కలగజేస్తాయి. అలాగే బయట బేకరీలలో లభించే పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్, నూనె పదార్థాలు కూడా చాలా మందికి జీర్ణం కావు. ముఖ్యంగా జీర్ణం కాని ఆహారాలను తినడం వల్లనే గ్యాస్ సమస్య ఏర్పడుతుంది. కనుక ఏ ఆహారాలను తింటే గ్యాస్ వస్తుందో గమనించాలి.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో కమాన్ పూర్ క్రీడాకారిని ప్రతిభ

కమాన్ పూర్ జనవరి 1: రాష్ట్రస్థాయి సీఎం సీఎం కప్ అథ్లెటిక్ పోటీల్లో కమాన్ పూర్ క్రీడాకారుని నల్లవెల్లి ఆనంది ప్రతిభ చూపి సిల్వర్ మెడల్ సాధించారు. ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఆనందిని బుధవారం హనుమకొండ లోని జేఎన్ఎం స్టేడియంలో జరిగిన సీఎం కప్పు రాష్ట్ర స్థాయి అథ్లే పోటీలలో అండర్ 16 సంవత్సరాల లో 600 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి ప్రతిభ చాటింది. అలాగే మండల కేంద్రంలో నల్లవెల్లి శంకర్ రెండవ కూతురు దీంతోపాటు ఎన్నో మార్లు అథ్లెటిక్ లో రానించి తన ప్రతిభను చాటుతోంది.. ఈ సందర్భంగా కోచ్ రమేష్ ,రవీందర్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు అన్న వేన లక్ష్మీరాజ్యం, బండ సాయి శంకర్, జబ్బార్ ఖాన్, తదితరులు అభినందించారు.



# ఒంటినిండా బంగారంతో శ్రీవారిని దర్శించుకున్న భక్తుడు



## సోషల్‌మీడియాలో వీడియో వైరల్

తిరుమల, జనవరి1 : న్యూ ఇయర్ సందర్భంగా తిరుమల శ్రీవారిని ఓ భక్తుడు దర్శించుకోవడం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఏడుకొండల వాడిని రోజుకు లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు కదా.. అందులో వింత ఏముందని అనుకుంటున్నారా! వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంలో వింత లేదు.. అయితే వచ్చిన భక్తుడు ఒంటి నిండా బంగారంతో రావడమే ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటుంది. హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ మంగళవారం నాడు ఇంటి నిండా బంగారంతో తిరుమలకు వచ్చాడు. దాదాపు 5 కిలోల బంగారు ఆభరణాలను ధరించి అతను శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా క్యూలైన్‌లో వేచి ఉన్న విజయ్‌కుమార్ ధరించిన భారీ ఆభరణాలు.. మిగతా భక్తుల దృష్టిని ఆకర్షించాయి. మెడలో, చేతికి ఉన్న భారీ ఆభరణాలను భక్తులు ఆసక్తిగా పరిశీలించారు. అయితే బంగారంపై తనకు ఆసక్తి ఎక్కువ అని.. అందుకే ఇలా భారీ ఆభరణాలు చేయించుకుని, ధరిస్తున్నానని విజయ్‌కుమార్ తెలిపారు.

# వైజాగ్ సెంట్రల్ జైల్లో కలకలం

## సెల్‌ఫోన్లను పాతిపెట్టిన ఖైదీలు

విశాఖపట్నం, జనవరి1 : వైజాగ్ సెంట్రల్ జైల్లో మొబైల్ ఫోన్లు దొరకడం ఏపీ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా పెన్నా బ్యారక్ సమీపంలో పోలీసులకు నాలుగు అడుగుల లోతులో పాతిపెట్టిన ఓ ప్యాకెట్ కనిపించింది. పెన్నా బ్యారక్ సమీపంలోని పూల కుండీల వద్ద భూమిలో 4 అడుగుల లోతులో ఈ ఫోన్లను కవర్‌లో పెట్టి పాతిపెట్టారు. వాటిపై రెండు రాళ్లు కప్పి పైన పూల కుండీని పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించడంతో దాన్ని పరిశీలించగా అందులో రెండు సెల్‌ఫోన్లు, ఒక పవర్ బ్యాంక్, రెండు చార్జింగ్ వైర్లు, ఫోన్ బ్యాటరీ కనిపించాయి. సెల్‌ఫోన్లు దొరకడంతో పోలీసులు అప్రమత్తమై వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్‌ఫోన్లలో సిమ్ కార్డులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ విషయం తెలియగానే వైజాగ్ సీపీ శంఖబ్రత బాగ్చీ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సిమ్ కార్డులు దొరికన పెన్నా బ్యారక్‌లో రౌడీ షీటర్ హేమంత్ కుమార్ ఉన్నట్లుగా తెలుస్తోంది. విశాఖ సెంట్రల్ జైలు వివాదాలపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. సెంట్రల్ జైల్లో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వ్యవస్థలు ఏ స్థాయిలో నిర్వీర్యమయ్యా యో అర్థమవుతోందని అన్నారు. జైల్లో గంజాయి, సెల్‌ఫోన్ల ఘటనపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి పేర్నినాని సతీమణికి మరోసారి నోటీసులు

అమరావతి,జనవరి1 : మచిలీపట్నం ప్రైవేట్ గోదాం నుంచి రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీకి చెందిన నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని సతీమణి జయసుధకు పోలీసులు మరోసారి నోటీసులు అందజేశారు. నిన్న రాత్రి పోలీసులు పేర్నినాని ఇంటికి వెళ్లగా ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గోడకు నోటీసు అంటించి వెళ్లిపోయారు.బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు బందరులోని ఆర్.పేట పోలీస్‌స్టేషన్‌కు రావాలని నోటీసులో పేర్కొన్నారు. ఇదే కేసులో పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. బెయిల్ మంజూరు సందర్భంగా పోలీసుల విచారణకు సహకరించాలని జడ్జి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని విచారించి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. నిన్న పేర్నినానిపై ఏ- 6 నిందితుడని పోలీసులు తాజాగా కేసు నమోదు చేయగా ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్‌లో పేర్నినాని ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు. పరిశీలించిన కోర్టు ఈ కేసులో నానిపై వచ్చే సోమవారం ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# కార్పొరేషన్ రద్దు దిశగా అడుగులు

## అప్పుల కోసం.. కార్పొరేషన్లు... 5 కార్పొరేషన్లు...95 వేల కోట్లు

హైదరాబాద్,జనవరి 1, : అప్పు చేయడం తప్పు కాదు.. అవసరం ఉన్నప్పుడు చేయాల్సిందే. అవసరాలు తీర్చుకోవాల్సిందే. అంతే బాధ్యతగా తిరిగి చెల్లించాల్సిందే. ఇదే చాణక్యనీతి చెబుతున్న మాట. కానీ తాహతుకు మించి చేసే అప్పులు పెను నష్టాన్ని కలిగిస్తాయి. గత కేసీఆర్ ప్రభుత్వం ఇదే చేసింది. దొరికిన చోటల్లా అప్పులు చేసింది. అభివృద్ధి చేయడానికే అప్పులు చేశామన్న మాట ఆనాడు వినిపించారు. కానీ మార్కెట్లో ఉన్న వడ్డీల కంటే అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావడం ఒక తప్పు.అప్పుల కోసమే కార్పొరేషన్లు సృష్టించి ఎడా పెడా బాకీలు తెచ్చింది గత కేసీఆర్ సర్కార్. ఇప్పుడు అవి గుదిబండగా మారాయి. అప్పుల కుప్పగా అయ్యాయి. అందుకే వాటిలో ఏవి ఉండాలో ఏవి ఊడాలో డిసైడ్ చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదే చేస్తోంది. అప్పుల కుప్పగా మారిన కార్పొరేషన్ల లిస్టు రెడీ చేసింది. ఏవి సొంతంగా రెవెన్యూ జెనరేట్ చేసుకుని లాభాల్లో ఉన్నాయి.. ఏవి నిండా మునిగాయో లిస్టు రెడీ చేసింది. ఆ ప్రకారంగా వాటిని మూసేసేందుకు సిద్ధమవుతోంది. నిజానికి ప్రభుత్వ ఖజానాను ఫుట్ బాల్ మాదిరి ఆడుకోవడం కరెక్ట్ కాదు.రాష్ట్రంలో చాలా కార్పొరేషన్ల పరిస్థితి దినదినగండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్లుగా తయారైంది. సో వాటికి చెక్ పెట్టేలా లిస్ట్ రెడీ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వ నిధులు వృధా అవుతూ ఎలాంటి ఉపయోగం లేని వాటికి గుడ్ బై చెప్పబోతోంది. అందులోని ఉద్యోగులను ఇతర సంస్థల్లో విలీనం చేయాలన్న ఆలోచన చేస్తున్నారు. అటు ఎస్సీఎస్టీబీసీ కార్పొరేషన్లను మరింత బలోపేతం చేయడం, రెవెన్యూ ఎక్కువ జెనరేట్ చేస్తున్న వాటికి మరింతగా బూస్టప్ ఇచ్చేలా రేవంత్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది.తెలంగాణలో ప్రస్తుతం 90కి పైగా కార్పొరేషన్లు ఉన్నాయి. ఇందులో ఐదారు తప్ప మిగతా కార్పొరేషన్లకు ఎలాంటి ఇన్ కమ్ లేదు. కేవలం నామ్ కే వాస్తేగా నడుస్తున్నాయి. ఇందులోనూ ఎక్కువ కార్పొరేషన్లు రాజకీయ నిరుద్యోగుల పదవుల భర్తీ కోసం, ప్రభుత్వానికి అప్పులు తెచ్చి పెట్టేందుకు మాత్రమే ఉపయోగపడ్డాయి. సో ఓవరాల్ గా చూస్తే కార్పొరేషన్ల ద్వారా గత కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న మొత్తం అప్పులు 2 లక్షల 82వేల 84 కోట్లుగా ఉంది. ఇది మొత్తం తెలంగాణ రాష్ట్ర అప్పులో 42 శాతంగా ఉందంటే ఏ స్థాయి కుప్ప జమైందో అర్థం చేసుకోవచ్చు.ఇందులో ప్రభుత్వం హామీ ఇచ్చి, తీర్చాల్సిన అప్పులు ఒక లక్షా 27 వేల 208 కోట్లుగా ఉంది. అలాగే గత ప్రభుత్వ షూరిటీలతో అప్పులు తీసుకుని, వాటిని తీర్చే బాధ్యత కార్పొరేషన్ల మీద ఉన్నవి 95 వేల 462 కోట్ల రూపాయలు. అంతే కాదు ఇవన్నీ చాలవన్నట్లుగా కార్పొరేషన్లు సొంతంగా బాకీలు చేసి, తామే తీర్చే అప్పులు 59వేల 414 కోట్లుగా ఉంది. అయితే ఈ కార్పొరేషన్లకు ఇన్ కమ్ లేక వీటి అప్పులను కూడా సర్కారీ ఖజానా నుంచే చెల్లించాల్సిన పరిస్థితి దాపురించింది.ఉన్న కార్పొరేషన్లలో 90 శాతం కార్పొరేషన్లు అప్పుల ఊబిలోనే ఉన్నాయి. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా అప్పుల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రస్తుత ప్రభుత్వానికి తలకుమించిన భారంగా మారింది. అందుకే వాటిని సెట్ రైట్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ రెడీ చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇది ప్రజల భారాన్ని తగ్గించడం కోసమే. ప్రజల సంక్షేమం బాగుండాలంటే ముందుకు అధిక మిత్తీలకు తెచ్చిన అప్పుల్ని క్లియర్ చేసేయాల్సిన పరిస్థితి ఉంది.ప్రజా ధనాన్ని పకడ్బందీగా వాడాలి. ఎక్కడా రూపాయి వేస్ట్ కావొద్దన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. వాటిని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలన్న కాన్సెప్ట్ తో రేవంత్ ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగానే ఇప్పటికే గుదిబండగా ఉన్న లోన్ల రీస్ట్రక్చరింగ్ పై నజర్ పెట్టింది. అధిక వడ్డీలకు తెచ్చిన లోన్లపై టాప్ అప్ ల జోలికి వెళ్లడం లేదు. ఇంటి కోసం హోమ్ లోన్ తీసుకునే వారిలో కొందరు టైమ్ కంటే ముందుగానే తమ చేతికి డబ్బు అందినప్పుడల్లా ప్రిన్సిపుల్ అమౌంట్ కడుతుంటారు. లోన్ త్వరగా క్లియర్ చేసుకునే పనిలో ఉంటారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా అదే పని చేస్తోంది.తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ, టూరిజం డెవలమెంట్ కార్పొరేషన్, బేవరేజెస్ కార్పొరేషన్, జెన్‌కో, ట్రాన్స్‌కో, సివిల్ సప్లయ్స్, ఫారెస్ట్ డెవలప్ మెంట్, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లు, సింగరేణి వంటివి తమంతట తాము సెట్ చేసుకునే పరిస్థితిలో ఉన్నాయి. అంటే వాటికి వివిధ మార్గాల ద్వారా వచ్చే నిధులను జీతాలు, నిర్వహణ ఖర్చుల కోసం వాడుకుంటున్నాయి. ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితిలో లేవు.నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి చూపాల్సిన సెట్విన్ అనే కార్పొరేషన్ పూర్తిగా ఉనికి కోల్పోయింది. ఫిల్మ్ అండ్ టెలివిజన్, థియేటర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తో పాటు ట్రాక్టర్లు, హార్వెస్టర్లు కొనుగోలు చేసి రైతులకు అందించే ఆగ్రోస్ వంటివి నిధుల్లేక ఖాళీగా చేతులెత్తేసి రెడీగా ఉన్నాయి. ఆయిల్ ఫెడ్, మార్క్ ఫెడ్, హాకా వంటి సంస్థలకు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తోంది. వీటితో పాటే స్టేట్ హ్యాండి క్రాఫ్ట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్టేట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, మేదర కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్,ట్యాడీ టాపర్స్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్..మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, వుమెన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, వికలాంగుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ యోగాధ్యయన పరిషత్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, లెదర్ ఇండస్ట్రీస్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్, ఆగ్రోస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు, టెక్స్‌టైల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్, సెట్విన్, ట్రైకార్, తెలంగాణ ఫుడ్స్ వంటివి ఉన్నాయి. ఇలాంటి సంస్థలపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని అనుకుంటోంది. ఏం చేస్తే ఇవి ఉపయోగపడుతాయి? ఎలా చేయాలన్నది ఫైనల్ కాల్ తీసుకోబోతున్నారుఅసలు ఆదాయమే లేని కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా వాటి నుంచి ఎక్కువ వడ్డీతో అప్పులు తీసుకుంది గత సర్కారు. మొత్తం కార్పొరేషన్ల అప్పులు ఒక ఎత్తు అయితే? ఐదు కార్పొరేషన్లవే ఏకంగా 95 శాతం బాకీలున్నాయి. అందులో నెంబర్ వన్ లాస్ కంపెనీ కాళేశ్వరం కార్పొరేషన్. ఆ తర్వాత డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్, వాటర్ రీసోర్స్ కార్పొరేషన్, హౌసింగ్ కార్పొరేషన్, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, గొర్రెల కార్పొరేషన్ వంటివి ఉన్నాయి.ఇవే 95 శాతం అప్పులు తెచ్చుకున్నాయి. తెస్తే తెచ్చాయి.. కానీ మార్కెట్ లో ఒక వడ్డీ రేటు ఉంటే అంతకంటే ఎక్కువ పెట్టి తేవడంలో లాజిక్స్ ఏంటన్నది తేల్చే పనిలో ఉన్నారు. మార్కెట్ లో ఇంట్రెస్ట్ రేట్ యావరేజ్ గా 7.63 శాతంగా ఉంది. కానీ ఏకంగా 10.49% వడ్డీతో లోన్లు తెచ్చింది గత సర్కార్. ఇలా ఎవరైనా చేస్తారా? ఇది ఎంత గుదిబండో అర్థం చేసుకోలేకపోయారా? ఓన్లీ అడిగినంత అప్పులు ఇస్తే చాలు అనుకున్నారా?కాళేశ్వరం కార్పొరేషన్ పై 9.69% ఇంట్రెస్ట్ రేటుతో 74 వేల 599 కోట్ల రూపాయలు అప్పు చేశారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్ పై 9.48% వడ్డీ రేటుతో 20,200 కోట్లు అప్పులు చేశారు. వాటర్ రీసోర్స్ కార్పొరేషన్ పై అత్యధికంగా 10.49% ఇంట్రెస్ట్ తో 14 వేల 60 కోట్ల రూపాయలు బాకీలు తెచ్చారు. ఇది ప్రభుత్వ ఖజానాపై ఎంతలా భారం మోపుతోందో ప్రస్తుత ప్రభుత్వానికి అర్థమవుతోంది. ఇక హౌసింగ్ కార్పొరేషన్ పై 9 వేల కోట్లు, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పై 2,951 కోట్ల రుణాలు ఉన్నాయి.గొర్రెల కార్పొరేషన్ కింద గత ప్రభుత్వం గొర్రెల స్కీం కోసం 4 వేల కోట్లు, చేపల కోసం మరో 600 కోట్ల అప్పు చేసింది. ఇక హాస్పిటల్స్ నిర్మాణాల కోసం కూడా 3,535 కోట్లు కార్పొరేషన్ల కిందనే బాకీలు తీసుకుంది. అయితే ఇందులో హౌసింగ్ వంటి వాటికి కచ్చితంగా రుణాలు తీసుకోవాల్సినవే. అయితే ఎక్కువ వడ్డీ రేట్లకు బాకీలు తేవడమే ఇప్పుడు ఖజానాను ఖతం చేస్తోంది. తెలంగాణలో కార్పొరేషన్లు ఎలా అప్పుల ఊబిలో ఉన్నాయో చూశాం కదా. వీటితో రోజులు గడిచేకొద్దీ నష్టాలే తప్ప లాభాలు ఉండవు. అందుకే కార్పొరేషన్లను సెట్ చేయడం, లోన్లను రీస్ట్రక్చర్ చేయడం, సాధ్యమైనంత వరకు అసలు, బాకీలు తీర్చుకుంటూ వెళ్లడమే రేవంత్ సర్కార్ టార్గెట్ గా పెట్టుకుంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ అధిక వడ్డీలకు కేసీఆర్ తెచ్చిన ఈ లోన్ల రీ స్ట్రక్చరింగ్ పై రిక్వెస్టులు చేస్తూ వస్తున్నారు. కొంత వరకు సక్సెస్ అయ్యారు కూడా. ఓవైపు గత ప్రభుత్వం సృష్టించిన అప్పుల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించే ప్రయత్నాలు చేస్తుంటే విపక్షం మాత్రం ఇప్పటి ప్రభుత్వమే అప్పుల మీద అప్పులు చేస్తోందని విమర్శలు చేయడమే విడ్డూరం.




# నెల్లూరు టూ గోదావరి..
# పందెం కోళ్లు... రెడీ

నెల్లూరు, : సంక్రాంతి అంటే పందెం కోళ్ల చిందులు గుర్తుకొస్తాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్ల పందాలు చాలా జోరుగా భారీ ఎత్తున జరుగుతాయి. అందుకోసం ఇప్పటి నుంచి సిద్ధం అవుతున్నారు. పందెం కోళ్లను నెల్లూరు జిల్లాలో పెంచి, గోదావరి జిల్లాల్లో అమ్ముతున్నారు. సంక్రాంతి అంటే పందెం కోళ్లు గుర్తుకొస్తాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్ల పందాలు చాలా జోరుగా భారీ ఎత్తున జరుగుతాయి. అందుకోసం ఇప్పటి నుంచి సిద్ధం అవుతున్నారు. పందెం కోళ్లను నెల్లూరు జిల్లాలో పెంచి, గోదావరి జిల్లాల్లో అమ్మకాలు మొదలయ్యాయి. వీటికి గిరాకీ చాలా ఎక్కువే ఉందని అమ్మకందారులు చెబుతున్నారు. ఒక్కో కోడి ధర రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు పలుకుతోంది. స్థానిక పుంజుల కంటే ఇది చాలా తక్కువ ధర. ఉభయ గోదావరి జిల్లాలకు నెల్లూరు సింహపురి నుంచి కోడి పుంజులు వస్తున్నాయి. నెల్లూరు జిల్లాల్లో పెంచిన కాకి, నెమలి, డేగ, పచ్చకాకి, కేతువ తదితర జాతుల కోడి పుంజులను గోదావరి జిల్లాల్లో అమ్ముతున్నారు. పందెం రాయుళ్లు ఆయా కోడి పుంజులను కొనుగోలు చేస్తున్నారు. సింహపురి కోడి పుంజులపై పందెం రాయుళ్లు ఆసక్తి చూపుతున్నారు. నెల్లూరు జిల్లా వ్యాపారులు రావుల పాలెం-ఏలూరు జాతీయ రహదారి, రద్దీ రోడ్ల వెంబడి కోడి పుంజులను అమ్మకాలు చేస్తున్నారు.సంక్రాంతి వచ్చిందటే ఉభయ గోదావరి జిల్లాల్లో గుర్తొచ్చేది కోడి పందాలే. తూర్పు గోదావరి జిల్లాలో మురమళ్ల, కాట్రేనికోన, వేట్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, వెంప, సీసలి, దుంపగడప ప్రాంతాలు కోడి పందేలకు పేరు పొందాయి. అయితే ఇవి కాకుండా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కోడిపందాలు జోరుగా సాగుతాయి. పెద్ద బరుల్లో రోజుకు 20 నుంచి 30 పందాలు జరిగితే, గ్రామాల్లో జరిగే చిన్న వాటికి లెక్క ఉండదు. సంక్రాంతి మూడు రోజుల పాటు జరిగే వేలాది కోడి పందాలకు కోడి పుంజులు అవసరం అవుతాయి. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో సొంతంగా కోడి పుంజులను మేపడం, వాటికి పందాలను నేర్పడం వంటివి చేస్తారు. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కోడి పుంజులు సరిపోగా, ఇతర ప్రాంతాల నుంచి కోడి పుంజులను తెప్పిస్తారు. కోడిపందేల్లో రంగంలోకి దింపే భీమవరం బ్రీడ్ పుంజులకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. సంక్రాంతి కోడి పందేల కోసం ఉండి, ఆకివీడు, చెరుకుమిల్లి, చినమిరం, కాళ్ల, కోనసీమలోని అమలాపురం, లంక, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో భీమవరం బ్రీడ్ కోడిపుంజుల పెంచుతున్నారు. వీటి పెంపకంతో గోదావరి జిల్లాల్లో వందలాది మంది ఉపాధి కూడా పొందుతున్నారు. భీమవరం బ్రీడ్ పుంజులకు ఉన్న గిరాకీని దృష్టిలో పెట్టుకుని నెల్లూరులో కూడా కోళ్ల పెంపకం దారులు వీటినే అక్కడ పెంచుతున్నారు. నెల్లూరు భీమవరం బ్రీడ్ కోళ్లను పెంచి, ఉభయ గోదావరి జిల్లాల్లో తెచ్చి అమ్ముతున్నారు. ఇంకో నెల రోజుల్లో సంక్రాంతి పండగ రానుంది. నెల్లూరు జిల్లాకు చెందిన నాటుకోళ్ల పెంపకం దారులు, వ్యాపారులు అప్పుడే గోదావరి జిల్లాల్లో కోడి పుంజులను అమ్మేందుకు తీసుకొస్తున్నారు. ఒక్కొక్కరు 15 నుంచి 20 కోడి పుంజులను తెచ్చి అమ్ముతున్నారు. నలుగురైదుగురు బృందంగా ఏర్పాడి రావులపాలెం-ఏలూరు జాతీయ రహదారి వెంబడి, ఇతర రోడ్ల పక్కన ఖాళీ ప్రదేశాల్లో పందెం కోడి పుంజులను అమ్ముతున్నారు.పందెం కోళ్లలోని దాదాపు అన్ని రకాల జాతులు నెల్లూరు అమ్మకం దారుల వద్ద అందుబాటులో ఉన్నాయి. సాధారణంగా పందేల కోసం గోదావరి జిల్లాల్లో సిద్ధం చేసిన పుంజులు చాలా ధర ఉంటాయి. పందెం పుంజులను కొత్త అల్లుళ్ల మాదిరిగా దిట్టంగా పెంచుతారు. వాటికి మూడు నెలల ముందునుంచే మటన్ కీమా, డ్రైఫ్రూట్స్, ఇతర బలాన్నిచ్చే ఆహారం అందిస్తుంటారు. శరీర బలంగా ఉండేందుకు వాకింగ్, ఈత కొట్టడించడం, పరిగెత్తించడం, నీళ్ల పోతలు, శాఖాలు తదితర రూపాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు.వాటికి అందించే ఆహారం, శిక్షణను బట్టి ఒక్కొక్క పుంజు ధర రూ.25 వేల నుంచి రూ. లక్ష కూడా దాటి పోతుంది. అదే నెల్లూరు పంజులు అంత భారీ ధరలు ఉండవు. చూడటానికి స్థానిక పుంజులకు ఏమాత్రం తీసిపోని విధంగా సైజులు, రంగుల్లో నెల్లూరు పుంజులు ఉంటాయి. పంజు రంగు, ఎత్తు, బరువును బట్టీ వాటి ధర రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు ఉంటుంది. దీంతో తక్కువ ధరకు రావడంతో పందెం రాయుళ్లు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. వాటి కాళ్ల సామర్థ్యం, ప్రత్యర్థిపై దాడి చేసే వేగాన్ని పరీక్షించేందుకు డింకీ పందేలు కట్టి బాగున్న కోడి పుంజులను బేరమాడి కొనుగోలు చేస్తున్నారు. నెల రోజుల పాటు వాటికి తగిన మేతను అందించి శిక్షణ ఇచ్చి కోడి పందెలకు సన్నద్ధం చేస్తారు.

# మళ్లీ మహాప్రస్థానం అంబులెన్స్

విజయవాడ, : ఏపీలో ఆ కష్టాలకు ఇక చెల్లు. మనిషి మరణంలోనూ, తప్పని తిప్పలు కోకొల్లలు. మృతదేహాలను బైక్ పై, ఎద్దుల బండిపై, లేకుంటే ఒక్కరే ఎత్తుకొని తీసుకుపోయిన సంధర్భాలు ఎన్నో ఎన్నెన్నో మనకు కనిపిస్తాయి. ఆ కష్టాలకు చెక్ పెట్టేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో మృతువు సమయంలోనూ, ఆర్థిక భారం మోయలేని కుటుంబాలకు ఊపిరి అందినట్లే.వైద్యశాలలో ఎవరైనా మరణిస్తే, ఆ మృతదేహాన్ని ఇంటికి తరలించాలంటే జేబులో డబ్బులు ఉండాలి. అంతేకాదు మృతదేహం అనగానే, భారీ మొత్తం చెల్లించుకోవాలి. ఇక పేద కుటుంబీకులైతే, ఆ బాధ వర్ణనాతీతం. ఓ వైపు కుటుంబంలోని వ్యక్తి మృతి, మరోవైపు చేతిలో చిల్లిగవ్వ లేక ఎందరో కన్నీరు కార్చిన ఘటనలు కూడా ఉన్నాయి. కొందరు స్వయంగా మోసుకెళ్లిన ఘటనలు ఉండగా, మరికొందరు బైక్స్ పై, సైకిళ్లపై కూడా మృతదేహాలను తీసుకెళ్లిన రోజులు ఉన్నాయి. ఈ కష్టాలను గుర్తించిన ప్రభుత్వం మరోమారు మహా ప్రస్థానం అంబులెన్స్ లను ప్రవేశపెట్టింది.2014-19 టీడీపీ పరిపాలన కాలంలో మహా ప్రస్థానం అంబులెన్స్ పథకానికి శ్రీకారం చుట్టారు. ఆ తరువాత అనివార్య కారణాల వల్ల పథకం అమలు కాలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం, ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వెంటనే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు మహా ప్రస్థానం అంబులెన్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. వెంటనే పథకం అమలు లోకి రావాలని నిర్ణయించిన ఏపీ సర్కార్, ఏడాదికి వీటి నిర్వహణకు రూ. 9.54 కోట్లు ఖర్చు పెట్టనుంది.అసలే మనిషి చనిపోయిన సమయంలో పడే రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వైద్యశాల నుండి మృతదేహాలను తరలించేందుకు కేవలం ఒక్క 108 కాల్ తో మహా ప్రస్థానం వాహనం ముందుకు రానుంది. దీనితో డబ్బులు అధికంగా వసూలు చేసే, అంబులెన్స్ సామ్రాజ్యానికి కొంత చెక్ పెట్టినట్లు చెప్పవచ్చు. మొత్తం మీద మహా ప్రస్థానం అంబులెన్స్ స్కీమ్ మంచిదేనంటున్నారు ఏపీ ప్రజలు.

### ప్రజలకు పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా

# అధికారులు సిబ్బంది ముందుకు సాగలి

## చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల: బుధవారం రోజున చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని, స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త ఆశలతో స్వాగతం

**హైదరాబాద్,:** క్యాలెండర్ మారిపోయింది... కొత్త క్యాలెండర్ వచ్చేసింది.. కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేశాం,,,. 2024కి వీడ్కోలు పలికి.. సరికొత్త ఆశలతో 2025ను ఆహ్వానించాము..గడిచిన క్షణాల నుంచి మంచిని తీసుకొని రాబోయే కాలం లో విజయాల వైపు నడిచేందుకు న్యూ ఇయర్ తీర్మానాల్లో భాగంగా వారి డైరీలో ప్రణాళికలు రాసుకుంటున్నారు.ఇప్పటి వరకు చేయాలనుకున్నవి చేయలేకపోవడానికి కారణాలను పరిశీలించుకొని ఇకపై వచ్చే రోజుల్లో అన్ని సక్రమంగా చేసుకునేలా తమ కు తాము సూచనలు చేసుకుంటున్నారు. కొందరు రోజూ ఉదయం వాకింగ్ చేయడం, ఇంకొందరు జిమ్‌కు వెళ్లడం, మరికొందరు పుస్తకాలు చదవడం, కొత్త భాషలు నేర్చుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

కొత్త ఏడాది.. కొత్తగా స్టార్ట్ చేయాలి. అలవాట్లు, అభిరుచుల విషయంలోనూ కొన్ని రిజల్యూషన్స్ తీసుకోవాలి. అప్పుడే మన జీవితం కూడా కొత్తగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ కొన్ని విషయాల్లో నియమాలు పెట్టుకోవాలి. లేదంటే కొత్త అనుకుంటూనే పాత రోతలోనే మిగిలిపోతాం. అందుకే మీలోని చెడును వదిలిపెట్టేయాలనే నియమం పెట్టుకోండి. రాబోయే ఏడాది దాన్ని సాధించడం కోసం కష్టపడాలి. వాటిని ఏదో రెండు మూడు రోజులు కాకుండా.. మీ మాటే శాసనంగా నిరంతరం ఫాలో అయితే మీకు మంచిది. మీ న్యూ ఇయర్ రిజల్యూషన్స్ మీ వ్యక్తిగత వృద్ధి కోసమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా చూసుకోండి.మీ ప్రియమైనవారితో మీ సంబంధాలను పెంచుకోండి. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. మీకు విలువ ఇస్తున్నారు కదా అని వారిని లైట్ తీసుకోకండి. మీ కుటుంబం, స్నేహితులు లేదా సహోద్యోగులు కావచ్చు. వారితో మంచి రిలేషన్ ఏర్పరచుకోవడానికి సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టడానికి ప్రయత్నించండి. ఇది మీ బంధాన్ని బలోపేతం చేస్తుంది. మీ మానసిక శ్రేయస్సుకు సానుకూలంగా దోహదం చేస్తుంది.

కొత్త విషయాలను అన్వేషించడానికి, ప్రయత్నించడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ట్రై చేయండి. ఇది జీవితానికి గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం కోసం తలుపులను తెరిచి ఉంచండి. కొత్త అభిరుచిని కనుగొనండి. కొత్త విషయాలు తెలుసుకోండి. దానికోసం రీసెర్చ్ చేయండి. ఇది మీకు సబ్జెక్ట్ పెరిగేలా చేస్తుంది. అప్పుడు మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది.ఈ ఆధునిక జీవితంలో పర్యావరణంపై ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ప్రయత్నం చిన్నదైనా పర్యావరణంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అలాగే మీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను మంచి కోసం ఉపయోగించండి. ఆన్‌లైన్‌లో ఉన్నవన్నీ నిజం కాదని గుర్తుంచుకోండి. అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలి. మంచి కంటెంట్‌ను మాత్రమే షేర్ చేయండి. వీలైతే సోషల్ మీడియా తక్కువగా వాడండి.జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యమే మీ ప్రాధాన్యతగా ఉండాలి. వచ్చే ఏడాది సమతుల్యమైన, మరింత అనుకూలమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రయత్నించండి. వ్యాయామం కోసం ఓ అరగంట కేటాయించండి. మీ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. ఇది మీ శరీరంలో శ్వాస నియంత్రణ, జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది. అలాగే ఆర్థికంగా నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇందుకోసం ఖర్చులను తగ్గించుకోండి. కష్టపడి పని చేయాలి, లక్ష్యాల కోసం నిజాయితీగా ప్రయత్నించాలి. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా పొదుపు, ఖర్చు గురించి తెలియజేయండి. కొన్ని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సంపద పెరుగుతుందనుకునే విషయాల్లో పెట్టుబడులు పెట్టండి.మరో ముఖ్యమైన విషయం కొత్త ఏడాది అంటే పార్టీలు మాత్రమే కాదు. మత్తులో ఊగిపోవడం అంతకన్నా కాదు. రాబోయే ఏడాది జీవితం ఎంత అందంగా ఉండాలని మీరు కోరుకున్నా? మీ చుట్టూ ఉన్న పరిస్థితులు అందుకు దోహదపడాలి. చుట్టూ చీకట్లు అలముకుని ఉంటే మీరొక్కరే వెలుగులో బతకడం అసాధ్యం. కనుక సమాజాన్ని పట్టిపీడుస్తున్న అంధకారాన్ని పారద్రోలడం కూడా మన లక్ష్యాల్లో ఓ భాగంగా ఉండాలి. ఈ ఏడాదిలోనైనా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తామంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతుండటం విశేషం.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

## రిటైర్డ్ ఇంటర్మీడియెట్ ఆర్జేడీ ఎల్.సుహాసిని

జగిత్యాల,:సమగ శిక్షా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని, వారి సర్వీసులు క్రమ బద్దీకరించబడి, వారికి న్యాయం జరిగే వరకు వారి వెంట ఉంటానని రిటైర్డ్ ఇంటర్మీడియెట్ ఆర్జేడీ ఎల్.సుహాసిని స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 23 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం రిటైర్డ్ ఆర్జేడీ సుహాసిని బ సందర్శించారు.వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ, సమగ్ర శిక్షా ఉద్యోగులు 23 రోజులు చేస్తున్న పోరాటం సత్యాగ్రహం లాంటిదన్నారు. 18 ఏండ్ల నుండి సమగ్ర శిక్షా విభాగంలో దాదాపు ఇరవై వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు.వారికి న్యాయబద్దంగా, చట్టబద్దంగా రావాల్సిన హక్కులు, ప్రయోజనాలు రాకపోవడం బాధకరమన్నారు. నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బా పాఠశాలల్లో సమగ్ర శిక్షా ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. చాలీచాలనీ వేతనంతో, అనేక వ్యయ ప్రయాసలు ఓర్చుకుంటూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. ప్రసూతి సెలవుల వంటి కనీస సౌకర్యాలు లేకుండా మహిళా ఉపాధ్యాయులను పని చేయించుకోవడం అత్యంత బాధకరం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోను, తదుపరి తెలంగాణ రాష్ట్రం లోను సమగ్ర శిక్షా ఉద్యోగులకు సరైన న్యాయం జరగలేదన్నారు. 18 ఏండ్ల పాటు ప్రభుత్వం సేవలు తీసుకొని సమగ్ర శిక్షా ఉద్యోగుల సేవలను గాలికి వదిలిపెట్టడం సరికాదన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, వారు చెబుతున్న డిమాండ్లలో న్యాయం ఉందన్నారు. బేషరతుగా వారందరి సర్వీసులను క్రమబద్ధీకరించాల్సిందేనన్నారు. సర్వీసులు రెగ్యులరైజ్ చేసే వరకు పేస్కేల్ అమలు చేయాలని, జీవిత భీమా 20 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షలు ఇవ్వమని కోరుతున్నారని, ఇవి అతి సాధారణ డిమాండ్లన్నారు. రైతులకు ఐదులక్షల బీమా ఇస్తున్న ప్రభుత్వం, టీచర్లకు, విద్యారంగ నిపుణులకు ఇరవై లక్షల బీమాను చెల్లించలేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రైవేట్ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు ఏడాదికి పది లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తున్నారని, ప్రభుత్వ అధీనంలో పనిచేసే పాఠశాలల్లో పనిచేసే వారికి ఆమాత్రం బీమా సౌకర్యం కల్పింపజేయలేరా అని ఆమె ప్రశ్నించారు.రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, సమగ్ర శిక్షా ఉద్యోగులు మద్దతును ఇవ్వాలని, వారి సమస్యల పరిష్కారం అయ్యే వరకు అసెంబ్లీ వేదికగా పోరాటం జరుపుతానన్నారు. కాగా..23వ రోజు సమగ్ర శిక్ష.. ఉద్యోగులు...కారం మెతుకులు తిని తమ నిరసన తెలిపారు... ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జనవరి-01: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.

అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కియోస్క్ మిషన్ ప్రారంభించిన టీటీడీ అడిషనల్ ఈవో

తిరుమల,: టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఏర్పాటు చేసిన కియోస్క్(ఐఎాూఐ) మిషన్ ను టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ మిషన్ ను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టీటీడీకి విరాళంగా అందించింది.ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు తమకు తోచిన మొత్తాన్ని కియోస్క్ మిషన్ లోని క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా సులభతరంగా విరాళం ఇవ్వవచ్చు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, ఐటీ డీజీఎం బి.వెంక టేశ్వర నాయుడు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి రీజనల్ హెడ్ జి .రామ్ ప్రసాద్, డిప్యూటీ రీజనల్ హెడ్ వి.బ్రహ్మయ్య, ఇతర అధికారులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



**రాజన్న సిరిసిల్ల, జనవరి 2 :**
అమ్మాయికి న్యూ ఇయర్ విషెస్ చెప్పడమే ఆ విద్యార్థి పాలిట శాపమైంది. ఎంతో ఉత్సాహంగా తన క్లాస్‌మేట్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు సదరు విద్యార్థిపై దాడి చేశారు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంభీరావు పేట మండలం భీముని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శివకిశోర్ అనే10వ తరగతి విద్యార్థి న్యూ ఇయర్(బుధవారం) సందర్భంగా తన క్లాస్‌మేట్ అమ్మాయికి విషెస్ చెప్పాడు. కాగా, మా అమ్మాయికి విషెస్ చెప్తావా అని బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు శివకిశోర్‌పై దాడి చేశారు. మనస్థాపానికి గురైన శివ కిశోర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య విషయం తెలుసుకొని అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అందుకే ఆ దేవుడ్ని ప్రార్థించా

## - అజిత్ పవర్ తల్లి



**ముంబై,జనవరి 2 :**
మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్, పంధర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్తాపాలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

# 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు



**న్యూఢిల్లీ, జనవరి 2 :**
మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళుతుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.

# రైతు భరోసాపై కొత్తగా దరఖాస్తులు

## 14 నుంచి అమలు

**హైదరాబాద్, జనవరి 2 :**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం చర్చించింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరై, రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసా అమలుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టొద్దని కమిటీ అభిప్రాయ పడినట్లు సమాచారం. రైతు భరోసా అమలు కోసం కొత్తగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించాలని నిర్ణయించారు. సంక్రాంతి పండుగ(జనవరి 14) నుంచి రైతు భరోసా అమలు చేసే అవకాశం ఉంది. ధరణి ప్రకారం కోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు సమాచారం. సాగు చేయని భూములు తీసేస్తే కోటి 30 లక్షల ఎకరాలకు రైతు భరోసా అందే అవకాశం ఉంది.

# జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

## - వినోద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2 :**
తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# పరాహ అవతారంలో రామయ్య

**భద్రాచలం, జనవరి 2 :**
దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.

# మౌలిక వసతుల కోసం మెడికల్ విద్యార్థుల ధర్నా




**కుమ్రంభీం ఆసిఫాబాద్, జనవరి 2 :**
కాంగ్రెస్ పాలనో అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన, ప్రదర్శనలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్‌లోని కళాశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మెడికల్ కళాశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. యూనిఫామ్‌ని ధరించి కళాశాల ఎదుట బైఠాయించారు. కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు బోధించేందుకు కనీసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేని దుస్థితి నెలకొందని మెడికల్ విద్యార్థులు ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా హాస్టల్‌లో ఏర్పాటు చేయటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ అడిగేందుకు ప్రయత్నిస్తే విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్‌లో ప్రారంభం కావాల్సిన మెడికల్ కళాశాల తరగతులు డిసెంబర్లో ప్రారంభించి తమ రెండు నెలల కాలం వృథా చేశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాలలో సరిపడా ప్రొఫెసర్లను నియమించాలని, హాస్టల్లో విద్యార్థుల కోసం కనీస వసతులైన కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# స్టీల్ ఫ్యాక్టరీలో అగ్నప్రమాదం

### ఏడుగురు కార్మికులకు గాయాలు

**తిరుపతి,జనవరి :**
తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బుదవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. పరిశ్రమలోని ఫర్నేస్ బాయిలర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద శబ్దంతో బాయిలర్ పేలిపోయింది. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని నాయుడుపేట, నెల్లూరు ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, స్టీల్‌ప్లాంట్‌లో రాత్రి షిఫ్టులో 50 నుంచి 70 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా బీహార్‌వాసులేనని స్థానికులు చెబుతున్నారు. యాజమాన్యం వివరాలు చెప్పకుండా గోప్యత పాటిస్తుండటంతో అంతా అయోమయం నెలకొంది.

# అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

**న్యూఢిల్లీ,జనవరి 2 :**
1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.


## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

**న్యూఢిల్లీ, జనవరి 2 :**
జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

**నిర్మాణం 3.4 లక్షల చెట్లు తొలగించాలని నిర్ణయం**
**353కుటుంబాలను తరలించాల్సిక తప్పదు**

**తిరువనంతపురం, జనవరి 2 :**
శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు.



శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చరీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు బిజీ అవుతుంది.

విశ్వాజ

# 2025 ఆరంభం హుషారుగా..

ప్రస్తుతం మొబైల్స్ మన జీవితాలను శాసిస్తున్నాయి. ఒక సారి మొబైల్ చూడటం మొదలుపెడితే ఆగటమే ఉండదు. సోషల్ మీడియా మన ఆలోచనలను కమ్మేస్తుంది.

కొత్త ఆశలతో.. కొత్త ఊహలతో మళ్లీ కొత్త సంవత్సరం వచ్చేస్తోంది. 2025 హుషారుగా సాగాలంటే ఈ కింది పనులన్నీ మీరు చేయాల్సిందే!

ఎక్కువ చదవండి..

ప్రస్తుతం మొబైల్స్ మన జీవితాలను శాసిస్తున్నాయి. ఒక సారి మొబైల్ చూడటం మొదలుపెడితే ఆగటమే ఉండదు. సోషల్ మీడియా మన ఆలోచనలను కమ్మేస్తుంది. అసలు ఆలోచించకుండా చేసేస్తుంది. అందుకే మొబైల్స్ చూసే సమయాన్ని తగ్గించి.. ఆ సమయంలో నచ్చిన పుస్తకాలను చదవమని మానసిక నిపుణులు సలహా ఇస్తున్నారు. పుస్తకాలు చదవటం వల్ల మన ఆలోచనలలో స్పష్టత వస్తుంది. ఒక వేళ పుస్తకాలు చదివే అలవాటు లేకపోతే – ఆడియో పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయి. వాటిని శ్రద్ధగా విన్నా బావుంటుంది.

చిన్న పొదుపు

వారానికి వంద రూపాయలు దాచగలిగితే– ఏడాదికి 5200 రూపాయలు అవుతుంది. దానిని మంచి రిటర్న్స్ ఇచ్చే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడితే? అతి తక్కువ సమయంలో రెండు రెట్లు అవుతుంది. ఇది ఒక చిన్న ఉదాహరణే కావచ్చు.. చిన్నగా పొదుపు చేయటం మొదలుపెడితే – దీర్ఘకాలంలో మంచి ఫలితాలు ఇస్తాయి. చాలా మంది పొదుపు చేయటమంటే ఒకే సారి వేలో, లక్షలో జమపరుచుకోవటం అనుకుంటారు. అలా కాకుండా చిన్న చిన్న మొత్తాలను పొదుపు చేస్తే చాలా మంది ఫలితాలు ఉంటాయి. మనం చేసే పొదుపును ట్రాక్స్ చేసే అప్లికేషన్లు కూడా అనేకం వచ్చేసాయి. ఆర్థిక వ్యవహారాలపై కొద్దిగా అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ఎంతో ప్రయోజనం ఉంటుంది.

వ్యసనాలు మానండి..

ప్రపంచంలో అత్యంత సులభంగా చెప్పగలిగినది.. ఆచరణలో అత్యంత కఠినమైనది ఇదే! ఒకసారి అలవాటు అయిన తర్వాత సిగరెట్లు, ఆల్కాహాల్ వంటివి మానటం కష్టం. కానీ ఆ అలవాటును నెమ్మదిగా నియంత్రించుకోవచ్చు. ఉదాహరణకు ఒక నెల రోజులు పూర్తిగా సిగరెట్లు మానేస్తానని పెట్టుకుంటే– పెద్దగా ఇబ్బంది అనిపించదు. అదే విధంగా ప్రతి వారం తాగే మద్యం కోటాను సగానికి తగ్గించుకోవచ్చు. ఇలా చేయటం వల్ల అనుకూల ఫలితాలు వస్తున్న కొలది.. వ్యవసనాలు పూర్తిగా మానేందుకు అవకాశం చిక్కుతుంది.



కొత్త భాష నేర్చుకోండి..

కొత్త భాషలను నేర్చుకోవటం వల్ల మన ఆలోచనా పరిధి పెరుగుతుంది. కొత్త ప్రాంతాలకు వెళ్లినప్పుడు వారితో సంభాషించగలుగుతాం.. వారి సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకోగలుగుతాం.. అంతకు మంచి.. ఆ భాషలో ఉన్న సాహిత్యాన్ని చదవగలుగుతాం. ఇదంతా మన మేధో విస్తృతిని పెంచుతుంది. అంతే కాకుండా ఈ ఆధునిక యుగంలో భాషలు నేర్చుకోవటం చాలా సులభం కూడా. ప్రస్తుతం ఇంటర్నెట్‌లో అనేక యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా కొత్త భాషలు నేర్చుకోవటం సులభమనే చెప్పాలి.

విజన్ బోర్డు

2025లో ఏం చేయాలనుకుంటున్నామో ఆలోచించి.. వాటన్నింటిని ఒక చోట పెడితే దానిని విజన్ బోర్డు అంటారు. దీనిలో మనం చేయాలనుకుంటున్న ప్రయాణాలు కావచ్చు.. చేరుకోవాలనుకుంటున్న లక్ష్యాలు కావచ్చు.. ఊహలు కావచ్చు.. ఇలా మనకు సంబంధించిన వాటన్నింటినీ కలిపినదే ఈ విజన్ బోర్డు.

ధ్యానం..

రోజుకు ఒక అరగంట ధ్యానం చేయగలిగితే అద్భుతమైన ఫలితాలు లభిస్తాయి. యోగా, ధ్యానం ఒకటే అనుకొనేవారు ఇంకా ఉన్నారు. వారందరూ తెలుసుకోవాల్సినది ఒకటే. యోగా శరీరానికి సంబంధించినది. ధ్యానం మన మనసుకు సంబంధించినది. ఈ రెండు కలిపి చేయటం వల్ల ఇటు శరీరం అటు మనసు చురుకుగా పనిచేస్తాయి. ఆలోచనా విధానం కూడా మారుతుంది.

## అందంగా అలంకరిద్దాం!

నూతన సంవత్సరం వచ్చేసింది. శుభాకాంక్షలు చెప్పడానికి స్నేహితులు, బంధువులు మన ఇంటికి వస్తుంటారు. ఇంటిని అందంగా శోభాయమానంగా అమర్చుకుంటే అందరితో కలిసి సంతోషంగా గడిపేయవచ్చు. కొత్త ఏడాదిని స్వాగతిస్తూ ఇంటిని ఎలా ముస్తాబు చేసుకోవాలో తెలుసుకుందాం!



ఇల్లు శుభ్రం: ఇల్లు పరిశుభ్రంగా ఉంటేనే ఏ అలంకరణ చేసినా ఇంటి అందం ఇనుమడిస్తుంది. రోజూ చేసేదానికంటే కొంచెం ఎక్కువ శ్రద్ధ పెట్టి ఇంటిని శుభ్రం చేయండి. పాత కర్టెన్లు, బెడ్‌షీట్లు, సోఫా కవర్లు మార్చి కొత్తవి వేయండి. అలాగే పనికి రాని వస్తువులను తీసివేయండి. మీ అభిరుచిని తెలిపే పుస్తకాలను చక్కగా సర్దండి. అందమైన గాజు వస్తువులను పొందికగా అమర్చండి. వంటిల్లు, బెడ్‌రూమ్, స్టడీరూమ్, లివింగ్ రూమ్, హాల్ అన్నింటిని దుమ్ము, ధూళి లేకుండా శుభ్రం చేసి అక్కడి వస్తువులను అందంగా అమర్చండి. జలపాతాల సవ్వడి, పక్షుల అరుపులు వినిపిస్తూ అందమైన చేపలు తిరుగాడే అక్వేరియాన్ని హాల్లో అమర్చండి. ఇది పిల్లలను, పెద్దలను ఆకర్షిస్తుంది. మనీ ప్లాంట్, స్నేక్ ప్లాంట్ లాంటి మొక్కల కుండీలను కూడా గది మూలల్లో ఉంచండి.

ముగ్గులు: రంగురంగుల ముగ్గులు ఇంటి శోభని పెంచుతాయి. రంగులతోనే కాకుండా రకరకాల పూల రెక్కలతో చిన్న చిన్న ముగ్గులను అక్కడక్కడా పెడితే ఇంటికి మంచి కళ వస్తుంది. ఇంటి గుమ్మం, దేవుని గది. బెడ్ రూమ్‌ల ముందు ముగ్గులు వేస్తే బాగుంటుంది. హాల్లో సోఫా ఎదుట కొంచెం పెద్ద ముగ్గు ఉండేలా చూసుకోవాలి.

ఫెయిరీ లైట్స్: బాల్కనీ, గార్డెన్ ఏరియాలను ఫెయిరీ లైట్లతో అలంకరించండి. ఇవి సాయంత్రం వేళ అందంగా అహ్లాదకరంగా కనిపిస్తాయి. గార్డెన్ మధ్యలో టేబుల్.... చుట్టూ కుర్చీలు వేస్తే అతిథులు కూర్చోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇంటి ముందు, బాల్కనీలో కూడా కుర్చీలు వేసి ఉంచండి. ఇంటి పరిసరాల్లో నియాన్ లైట్లు ఏర్పాటు చేస్తే అహ్లాదకరంగా ఉంటుంది.

గోడల అలంకరణ: గోడల మీద అందమైన ఫొటో ఫ్రేమ్‌లు, చక్కని పెయింటింగ్‌లు, పిల్లలు–స్నేహితులతో కలిసి దిగిన ఫొటోలు ఏర్పాటు చేస్తే చూడడానికి ఆకర్షణీయంగా ఉంటుంది. చిన్న కథలు, సరదా వాక్యాలు రాసిన రంగుల కాగితాలు అక్కడక్కడా అంటిస్తే అతిథులను కట్టిపడేస్తాయి.

కొవ్వొత్తులు: రకరకాల కొవ్వొత్తులు ప్రస్తుతం అందుబాటులో ఉంటున్నాయి. కొవ్వొత్తుల వెలుతురులో ఇల్లు మెరిసిపోతుంది. మంచి సువాసనలు వెదజల్లే కొవ్వొత్తులు కూడా లభ్యమవుతున్నాయి. వీటిని టీవీకి ఇరుపక్కలా, టీపాయ్ మీద, సోఫా పక్కన ఏర్పాటు చేస్తే ఇల్లు సువాసన భరితంగా కళకళలాడుతుంది. వేలాడే లాంతర్లు, చిన్న దీపాలతో కూడా ఇల్లు అలంకరించుకోవచ్చు.

## ఇక.. బీటా బేబీస్!

మానవ చరిత్రలో మరో నవ శకం ఆరంభం కానున్నది. నేటి నుంచి.. సరికొత్త తరం ఈ ప్రపంచంలో అడుగుపెడుతున్నది. 2025 జనవరి 1 నుంచి 2039 డిసెంబర్ 31 మధ్య జన్మించేవారిని.. 'జెన్–బీటా'గా చెబుతున్నారు. 'జెన్–ఆల్ఫా'కు నిన్నటితోనే ఫుల్‌స్టాప్ పడిపోగా.. ఇక 'జెన్–బీటా' హవా మొదలుకానున్నది. 2010–2024 మధ్య పుట్టినవారిని 'జనరేషన్–ఆల్ఫా' అని పిలుస్తున్నారు.

దీనిని అనుసరించే.. రాబోయే తరానికి 'జనరేషన్–బీటా'గా పేరు పెట్టారు. వీరిని ముద్దుగా.. 'బీటా బేబీస్' అని పిలవనున్నారు. ఈ జనరేషన్ అద్భుతమైన సాంకేతిక ప్రపంచంలో పెరగనున్నది.




స్మార్ట్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించినప్పటికీ.. జెన్–ఆల్ఫా కన్నా మిన్నగా.. వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేది మాత్రం జెన్–బీటానే! వారి రోజూవారి జీవితంతోపాటు చదువు, ఆరోగ్య సంరక్షణ, వినోద కార్యకలాపాల్లోనూ అత్యాధునిక సాంకేతికత వారికి వెన్నుదన్నుగా నిలవనున్నది. అయితే, వీరికి ఎంత అధునాతన సాంకేతికత అందివచ్చినా.. అంతేస్థాయిలో సవాళ్లు ఎదురుకానున్నాయి. ముఖ్యంగా వాతావరణ మార్పులు, పట్టణీకరణ, పెరుగుతున్న ప్రపంచ జనాభా.. వాటి దుష్ఫలితాలను జెన్–బీటా వారసత్వంగా పొందనున్నది. అందుకే, వీరు తమ ముందటి తరాల కన్నా మిన్నగా.. పర్యావరణ స్పృహతో మెలగాల్సి ఉన్నది. లేకుంటే.. తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మరో విషయం.. వీరిలో చాలామంది 22వ శతాబ్దపు ప్రారంభాన్ని చూసే అవకాశం కూడా ఉన్నది.

# వ్యాపారం

## ఉద్యోగం మానేసి వ్యాపారం చేయాలని అనుకుంటున్నారా..? ఆ బీమాతో ఎంతో ధీమా

సొంతంగా వ్యాపారం చేయాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని చాలామంది కలలు కంటారు. తమతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించాలని ఆశ పడతారు. మంచి ఉద్యోగం చేస్తూ ఎక్కువ జీతం సంపాదిస్తున్నా కొందరి ఆలోచన ఎప్పుడూ సొంత వ్యాపారంపైనే ఉంటుంది. లక్షల రూపాయల జీతం వచ్చే ఉద్యోగాలను వదులుకుని, సొంత వ్యాపారాలు చేస్తున్న వారి గురించి తరచూ వింటూనే ఉంటాం.

మంచి కంపెనీలో చేస్తున్నఉద్యోగాన్ని వదిలి వ్యాపారంలోకి దిగాలనుకోవడం సాహసమనే చెప్పవచ్చు. అయితే క్రమశిక్షణ, పట్టుదలలో ఈ రంగంలో విజయం సాధించినవారు చాలామంది ఉన్నారు. ఇలాంటి ఆలోచన ఉన్నవారు ఈ కింద తెలిపిన ప్రాథమిక ప్రణాళికలు వేసుకోవడం చాలా అవసరం. ఈ సమయంలో బీమా అనేది అందరికీ అండగా ఉంటుంది. ముందుగా మీ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా అంచనా వేయాలి. కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకూ మీ ఖర్చులన్నింటినీ కవర్ చేయడానికి మీ దగ్గర డబ్బులు ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే వ్యాపారం ప్రారంభించగానే లాభాలు రావు. కాబట్టి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి మీ దగ్గర తగినంత పొదుపు అవసరం.

ఆదాయం పెంపు

వ్యాపారాన్ని ప్రారంభించిన వెంటనే ఆదాయం ఒక్కసారిగా రాదు. మీకు వచ్చే లాభాలలో హెచ్చుతగ్గులు కనిపిస్తాయి. ఈ ఒత్తిడిని అధిగమించడానికి సరైన ఆదాయ ప్రణాళికను ఎంచుకోవాలి. పాలసీ మొదటి సంవత్సరం ముగియగానే చెల్లించడం ప్రారంభించే పాలసీలు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా వచ్చే అదనపు ఆదాయం లాభదాయమైన వ్యాపారాన్ని నిర్మించడానికి ఉపయోగపడుతుంది.

కుటుంబానికి భద్రత

వ్యాపార రంగం ఎప్పుడూ ఒడిదొడుకులకు గురవుతూ ఉంటుంది. ఒక్కోసారి ఆర్థికంగా ఇబ్బందులను కలిగిస్తుంది. ముఖ్యంగా ప్రారంభ దశలో అవస్థలు పడేలా చేస్తుంది. కాబట్టి మీరు ఉద్యోగంలో ఉండగానే జీవిత బీమా తీసుకోవాలి. అకాల మరణం సంభవించినా, అంగవైకల్యానికి గురైనా మీ కుటుంబానికి బీమా అండగా ఉంటుంది.

కంపెనీలో ఉద్యోగిగా ఉన్నప్పుడు మీకు మెడిక్లెయిమ్ తదితర ఆరోగ్య బీమా కవర్ అవుతుంది. ఉద్యోగం మానేయ్యగానే వాటిని కోల్పోతారు. ఈ రోజుల్లో యుక్త వయసులోనే అనారోగ్యాలు సంభవిస్తున్నాయి. ఆస్పత్రి బిల్లులు లక్షల్లో ఖర్చవుతున్నాయి. కాబట్టి ఉద్యోగం మానేయ్యగానే ఆరోగ్య బీమా తప్పకుండా తీసుకోవాలి.

కుటుంబ సభ్యుల కోసం

పిల్లల చదువులకు, పెద్ద వారైన తల్లిదండ్రుల అవసరాలకు నిర్మాణాత్మక ప్రణాళిక అవసరం. వాటికి అవసరమైన నిధులు మీ దగ్గర ఉండేలా చూసుకోవాలి. వ్యాపారం ప్రారంభించగానే మొదటి నెల నుంచి వీటికి సొమ్ములను కేటాయించడం కుదరదు. కాబట్టి కుటుంబ అవసరాలను కోసం తగినంత సొమ్మును పక్కన పెట్టుకోవాలి.

ఉద్యోగ విరమణ ప్రణాళిక : వ్యాపారంలో ఆర్థికంగా స్థిరత్వం వచ్చిన తర్వాత మీ దీర్ఘకాలిక భవిష్యత్తు కోసం ఆలోచించాలి. ఎందుకుంటే మీరు ఉద్యోగం నుంచి వ్యాపారానికి రాగానే పీఎఫ్ తదితర పథకాలు రద్దవుతాయి. ఈ నేపథ్యంలో పెన్షన్ ప్లాన్లు, పెట్టుబడి పథకాలు తదితర వాటిని అన్వేషించాలి.

## మన ఆయుధాలకు ప్రపంచంలో యమ డిమాండ్..

# పదేళ్లలో పదిరెట్లు పెరుగుదల



భారతదేశం అన్ని రంగాలలో క్రమంగా అభివృద్ధిని సాధిస్తోంది. వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో దూసుకుపోతుంది. ప్రజల అవసరాలకు తగిన విధంగా ఉత్పత్తి చేయడంతో పాటు విదేశాలకు ఎగుమతులు జరుపుతోంది. ఈ నేపథ్యంలో మన రక్షణ ఎగుమతులు విపరీతంగా పెరిగాయి.

దాదాపు పదేళ్లలో రక్షణ రంగ ఎగుమతులు పది రెట్లు అభివృద్ధి సాధించాయి. మెరుగైన టెక్నాలజీతో తయారైన మన ఆయుధాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఏర్పడింది. పదేళ్ల క్రితం రూ.2 వేల కోట్లుగా ఉన్న ఆయుధాల ఎగుమతులు ప్రస్తుతం రూ.21 వేల కోట్లకు చేరాయి. రక్షణ రంగానికి సంబంధించి గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మన దేశం మారుతోంది. పదేళ్లలో పెరిగిన ఎగుమతులే దీనికి నిదర్శనం. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్వయంగా వెల్లడించారు. మధ్య ప్రదేశ్ లోని మోవ్ కంటోన్మెంట్ లోని ఆర్మీ వార్ కాలేజీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు పెంచాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), ప్రాక్సీ వార్ ఫేర్, ఎలక్ట్రోమాగ్నేటిక్ వార్ ఫేర్, స్పేస్ వార్ ఫేర్, సైబర్ టాక్ లతో సాంప్రదాయేతర యుద్ధ సాధనాలు నేడు రక్షణకు పెను సవాలుగా మారాయని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఇలాంటి దాడులను అరికట్టేందుకు సైన్యం సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ సంబంధాల్లోనూ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రాబోయే రోజుల్లో కొందరు అధికారులు డిఫెన్స్ అటాచ్ లుగా పనిచేస్తారని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రపంచ స్థాయిలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడం వీరి ప్రథమ లక్ష్యమన్నారు. స్వావలంబన ద్వారా మాత్రమే మనం రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోగలమని, అప్పుడే ప్రపంచ వేదికపై మనకు మరింత గౌరవం లభిస్తుందన్నారు. భద్రతపై పూర్తి గా శ్రద్ధ చూపినప్పుడే ఆర్థిక పరిస్థితి బాగుంటుందని, ఆర్థిక పరిస్థితి బాగున్నప్పుడే దేశ భద్రత పటిష్టంగా ఉంటుందన్నారు.మన దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగ రక్షణ సంస్థణ సంస్థలు సుమారు వంద దేశాలకు రక్షణ ఎగుమతులు చేస్తున్నాయి. వీటిలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి తదితర వాటితో పాటు బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి, అర్టిలరీ గన్లు, డోర్నియర్ 228 ఎయిర్ క్రాఫ్ట్, రాడార్లు, ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణులు, పినాకా రాకెట్లు ఉన్నాయి. ప్రపంచ పెద్దన్నగా భావించే అమెరికా కూడా మన దేశం నుంచి కొన్ని రక్షణ పరికరాలను దిగుమతి చేసుకుంటుంది. వీటిలో ఫ్యూజులేజ్, రెక్కలు, విమానాల విడి భాగాలు, బోయింగ్, హెలికాప్టర్ విడిభాగాలు ఉన్నాయి. ఆర్మేనియాకు ఫిరంగి తుపాకులు, ఆయుధాలను గుర్తించే రాడార్లు, క్షిపణులు, రాకెట్ వ్యవస్థలు, బుల్లెట్ ప్రూఫ్ దుస్తులు, నైట్ విజన్ పరికరాలను మనం ఎగుమతి చేస్తున్నాం.

## దేశీయ రూట్లలో వై-ఫై సేవలు.. ఎయిర్ ఇండియా విమానాల్లో ఫస్ట్..!

టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నది. తన దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో వై–ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ సర్వీసులు అందిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది.

తన ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ 787–9, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో విమానాల్లో వై–ఫై కనెక్టివిటీ అందిస్తున్నట్లు తెలిపింది.

దేశీయంగా విమానాల్లో ఇన్–ఫ్లైట్ వై–ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ ఆఫర్ చేస్తున్న తొలి సంస్థగా టాటా సన్స్ ' ఎయిర్ ఇండియా నిలిచింది.

గతేడాది జూలైలో అంతర్జాతీయ రూట్లలో నడిచే విమానాల్లో వై–ఫై సర్వీస్ ఆఫర్ చేసింది విస్తారా ఎయిర్ లైన్స్. అయితే, నవంబర్‌లో ఎయిర్ ఇండియాలో విస్తారా ఎయిర్ లైన్స్ విలీనమైంది.

విమాన ప్రయాణికులకు మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో వై–ఫై ద్వారా ఇంటర్నెట్ సేవలు ఉపయోగించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని టెలికం శాఖ గత నవంబర్ నెలలో ప్రకటించింది. 10 వేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తున్న విమానంలో ఈ వై–ఫై సేవలు అందుబాటులోకి తేవాలని పేర్కొంది.

ఈ నేపథ్యంలో దేశీయ రూట్లలో ప్రయాణించే విమాన సర్వీసుల్లో వై–ఫై కనెక్టివిటీ తెస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ రూట్లలో నడిచే ఎయిర్ బస్ ఏ350, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో, బోయింగ్ బీ787–9 విమానాల్లో ఎయిర్ ఇండియా తెలిపింది. ఇంట్రడ్యూసరీ పీరియడ్‌లో భాగంగా దేశీయ సర్వీసుల్లో వై–ఫై సేవలు కాంప్లిమెంటరీగా అందిస్తారు.

'వై–ఫై సేవలు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు ఒకటి కంటే ఎక్కువ పరికరాలతో ఇంటర్నెట్ తో కనెక్ట్ కావచ్చు.

నెట్ బ్రౌజింగ్, సోషల్ మీడియాలో చాటింగ్ చేయొచ్చు. బంధు మిత్రులకు టెక్స్ట్ మెసేజ్‌లు పంపొచ్చు' అని ఎయిర్ ఇండియా తెలిపింది.

Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# ఆరోగ్యం



## పచ్చిపాలలో చిటికెడు పసుపు కలిపి చర్మానికి అప్లై చేశారంటే.. చలికాలంలో ఆ సమస్యలు రానేరావు!



ప్రతిరోజూ ఒక గ్లాసు పాలు తాగడం వల్ల ఎలాంటి పోషకాల కొరత ఉండదని తరచూ వైద్యులు చెబుతుంటారు. పాలు ఆరోగ్యానికే కాదు చర్మానికి కూడా ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. అనేక చర్మ సమస్యలను తొలగిస్తుంది. ఇంట్లో మెరిసే చర్మాన్ని పొందాలంటే పచ్చి పాలలో దూదిని ముంచి ముఖానికి అప్లై చేస్తే సరి. చేతులతో కూడా మసాజ్ చేయవచ్చు. తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేడయం వల్ల మచ్చలేని చర్మం మీ సొంతం అవుతుంది.

పాలల్లో విటమిన్ ఎ, డి, ఇ కూడా ఉంటాయి. ఇవి చర్మంలో యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. చర్మ అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. మెనోపాజ్ తర్వాత కూడా చర్మాన్ని కాపాడుకోవాలంటే పాలు తప్పనిసరిగా మీ ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

పచ్చి పాలను రోజూ ముఖానికి పట్టించడం వల్ల చర్మం శుభ్రంగా ఉంటుంది. ఇది చర్మంపై సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేసి, మృతకణాలను తొలగిస్తుంది. ఇది చర్మం కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది.

చలికాలంలో చర్మం పొడిబారుతుంది. అయితే పచ్చి పాలను తేనెతో కలిపి రాసుకుంటే ఈ సమస్య సులువుగా దూరమవుతుంది. పాలలో మాయిశ్చరైజింగ్ పదార్థాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. అంతేకాకుండా ఇందులో ఉండే సహజ కొవ్వు, ప్రోటీన్, నీరు చర్మాన్ని మృదువుగా చేస్తాయి.

చలికాలంలో చర్మం పొడిబారడమే కాకుండా పలురకాల చర్మ సమస్యలు వస్తాయి. మొటిమల నుంచి దురద వరకు, దద్దుర్లు సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యల నుంచి బయటపడాలంటే పచ్చి పాలలో పసుపు చిటికెడు కలిపి రాసుకోవాలి. ఈ యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థం చర్మంపై ఇన్‌ఫెక్షన్‌ను తొలగిస్తుంది.

# అధరాల సంరక్షణకు ఇంట్లోనే లిప్‌బామ్ ఇలా తయారు చేసుకోండి



చలికాలంలో పెదవుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పెదవులపై యాంటిసెప్టిక్ క్రీమ్‌లతో మందపాటి పూత పూస్తే పెదవులు పగిలిపోతాయి. పెదవుల సంరక్షణకు యాంటిసెప్టిక్ క్రీమ్‌కు బదులు పెట్రోలియం జెల్లీ వినియోగించడం అవసరం.

చలికాలంలో పెదవుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పెదవులపై యాంటిసెప్టిక్ క్రీమ్‌లతో మందపాటి పూత పూస్తే పెదవులు పగిలిపోతాయి. పెదవుల సంరక్షణకు యాంటిసెప్టిక్ క్రీమ్‌కు బదులు పెట్రోలియం జెల్లీ వినియోగించడం అవసరం.

పెట్రోలియం జెల్లీ పెదాలను తేమగా ఉంచుతుంది. చలికాలంలో పెదాలను పొడిబారనివ్వదు. ఫలితంగా పగిలిన పెదవులు లేదా పగిలిన పెదాలను దరిచేరకుండా చికిత్స అందించవచ్చు. పెదవుల సంరక్షణలో పెట్రోలియం జెల్లీ చాలా స్పెషల్. పెట్రోలియం జెల్లీ లిప్‌స్టిక్‌ల నుంచి లిప్ బామ్‌ల వరకు అన్నింటిలో వినియోగించే ముఖ్య పదార్థం. పెట్రోలియం జెల్లీ పెదాలను రక్షించి, హైడ్రేట్‌గా ఉంచుతుంది.

పెదవులపై పెట్రోలియం జెల్లీని ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పెదాలకు తెలుపు రంగు పెట్రోలియం జెల్లీ అనువైనది. రకరకాల రంగుల్లో ఉండే పెట్రోలియం జెల్లీల్లో రసాయనాలు ఉంటాయి. అవి పెదవులను పాడుచేస్తాయి.రంగు రంగుల లిప్ బామ్‌లు వాడితే లిప్ స్టిక్ వేసుకోవాల్సిన అవసరం లేదు. కానీ అవి పెదవులకు అంత సురక్షితం కాదు. బదులుగా, ఇంట్లోనే లిప్ బామ్ తయారు చేసుకోవచ్చు. పెట్రోలియం జెల్లీ, కొబ్బరి నూనె ఉంటే చాలు లిప్ బామ్ తయారు చేసుకోవడం చాలా సులువు. 1 టీస్పూన్ పెట్రోలియం జెల్లీని కరిగించి, అందులో కొన్ని చుక్కల కొబ్బరి నూనె మిక్స్ చేసి ఫ్రిజ్‌లో ఉంచాలి. ఈ మిశ్రమం గట్టిపడితే లిప్ బామ్ సిద్ధం అయినట్లే.

రంగు లిప్ బామ్ తయారు చేయాలంటే కొన్ని ఎరుపు రంగు ఎండుద్రాక్షలు తీసుకుని, మెత్తగా రుబ్బి రసం తీయాలి. ఆ రసంలో కొబ్బరి నూనె, పెట్రోలియం జెల్లీని కలిపి ఫ్రిజ్‌లో ఉంచితే రెడ్ లిప్ బామ్ రెడీ అయినట్లే. ఎండు ద్రాక్షకు బదులు బీట్‌రూట్ కూడా వినియోగించవచ్చు. ఆయుర్వేదం ప్రకారం.. నెయ్యి పెదాలను తేమగా ఉంచుతుంది.



## ఇంగువతో కూడా బరువు తగ్గొచ్చు.. ఇంకా ఎన్నో బెనిఫిట్స్!

ప్రస్తుతం చాలా మంది అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నవారే ఉన్నారు. బిజీ లైఫ్ కారణంగా సరైన సమయానికి తినక పోవడం, గంటలకు గంటలు ఒకే చోట కూర్చోవడం, జంక్ ఫుడ్ తినడం, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాల వల్ల ఈజీగా వెయిట్ పెరిగి పోతున్నారు. బరువు పెరగడం వల్ల శరీరంపై చాలా నష్టాలు పడే అవకాశాలు ఉన్నాయి. డయాబెటీస్, రక్త పోటు, జీర్ణ సమస్యలు, గుండె పోటు వంటి పలు సమస్యలు ఎదురవుతాయి.

ప్రస్తుతం చాలా మంది అధిక బరువుతో ఇబ్బంది పడుతున్నవారే ఉన్నారు. బిజీ లైఫ్ కారణంగా సరైన సమయానికి తినక పోవడం, గంటలకు గంటలు ఒకే చోట కూర్చోవడం, జంక్ ఫుడ్ తినడం, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాల వల్ల ఈజీగా వెయిట్ పెరిగి పోతున్నారు. బరువు పెరగడం వల్ల శరీరంపై చాలా నష్టాలు పడే అవకాశాలు ఉన్నాయి. డయాబెటీస్, రక్త పోటు, జీర్ణ సమస్యలు, గుండె పోటు వంటి పలు సమస్యలు ఎదురవుతాయి.

బరువు తగ్గాలి అంటే శరీరంలో పేరుకు పోయిన కొవ్వును కరిగించాలి. వెయిట్ లాస్ కోసం మందులు కాకుండా.. వ్యాయామం, సరైన ఆహారం తీసుకుంటే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్ట వచ్చు. తినే ఆహారమే శరీర బరువును నియంత్రణలో ఉంచుతుంది. బరువు తగ్గటానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాంటి వారు ఇంట్లో ఉండే ఇంగును మర్చి పోతారు.

బరువును తగ్గించడంలో ఇంగువ చాలా బాగా ఉపయోగ పడుతుంది. ఇంగువ నీళ్లను తాగడం వల్ల త్వరగా బరువు తగ్గొచ్చు. బరువు తగ్గాలి అనేకునే వారు ఇంగువ నీళ్లను తాగడం అలవాటు చేసుకోవాలి. ఇంగువ అనేది ఇప్పుడు అందరి ఇళ్లలో కూడా ఉంటుంది. మరి ఇంగువతో శరీర బరువును ఎలా తగ్గించు కోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇంగువను ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిలో కలుపుకుని తాగితే.. బరువును తగ్గించుకోవచ్చు. ఇంగువలో యాంటీ ఒబేసిటీ గుణాలు ఉంటాయి. ఇవి వెయిట్ లాస్ అయ్యేందుకు హెల్ప్ చేస్తాయి. ప్రతి రోజూ ఇలా ఒక గ్లాస్ ఇంగువ నీటిని తాగితే.. సింపుల్ గా బరువు తగ్గొచ్చు.

ఇంగువ నీటితో అధిక బరువునే కాకుండా.. తల నొప్పిని కూడా తగ్గించు కోవచ్చు. అంతే కాకుండా పీరియడ్స్ లో వచ్చే నొప్పి కూడా ఇంగువ నీళ్లు బాగా ఉపయోగ పడతాయి. నెలసరి సమయంలో మహిళలకు ఎక్కువగా నొప్పి కలిగితే ఈ నీళ్లు తాగడం మంచిది.

## మాకరోని తినడం మంచిదేనా.. తింటే ఏం జరుగుతుంది!

ప్రస్తుతం మారిన జీవన విధానం కారణంగా.. ఆహారంలో కూడా అనేక మార్పులు చేటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, స్ట్రీట్ స్టైల్ ఫుడ్ ని ఎగబడి మరీ తినేస్తున్నారు. నోటికి కూడా రుచిగా ఉండటంతో వీటికి డిమాండ్ కూడా పెరిగింది. పెద్ద వారి నుంచి పిల్లలు సైతం వీటిని ఎంతో ఇష్టంగా తినేస్తున్నారు. వీటిని తినడం వల్ల అనేక రకాలైన అనారోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నా.. ఎవరూ లెక్క చేయడం లేదు.

ప్రస్తుతం మారిన జీవన విధానం కారణంగా.. ఆహారంలో కూడా అనేక మార్పులు చేటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్, స్ట్రీట్ స్టైల్ ఫుడ్ ని ఎగబడి మరీ తినేస్తున్నారు. నోటికి కూడా రుచిగా ఉండటంతో వీటికి డిమాండ్ కూడా పెరిగింది. పెద్ద వారి నుంచి పిల్లలు సైతం వీటిని ఎంతో ఇష్టంగా తినేస్తున్నారు. వీటిని తినడం వల్ల అనేక రకాలైన అనారోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నా.. ఎవరూ లెక్క చేయడం లేదు.

అయితే వీటి బదులు మార్కెట్లో విరివిగా దొరికే మాకరోని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

మాకరోనిని ఏ స్టైల్ లో చేసుకుని తిన్నా చాలా రుచిగా ఉంటుంది. మాకరోనితో ఒక్కటేంటి.. స్నాక్స్, బ్రేక్ ఫాస్ట్, డిన్నర్, కర్రీ ఒక్కటేంటి.. చాలా తయారు చేసుకోవచ్చు. మరి మాకరోని తినడం వల్ల లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మాకరోనిలో ఫైబర్ కంటెంట్ అనేది ఎక్కువగా ఉంటుంది. మాకరోనితో చేసే ఆహారాలు కొద్దిగా తిన్నా.. కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. అంతే కాకుండా ఇతర ఆహారాలను కూడా తీసుకోలేం. దానికి తోడు ఫైబర్ కారణంగా త్వరగా జీర్ణం అవుతుంది. దీంతో ఈజీగా బరువు అనేది తగ్గొచ్చు.

మాకరోని రుచిగా ఉండటమే కాకుండా పోషకాలు కూడా ఎక్కువే. కాబట్టి ఇది తినడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా అందుతాయి. మాకరోనిలో విటమిన్ బి, ఐరన్ లు మెండుగా ఉంటాయి. మాకరోని తింటే జీవ క్రియ కూడా మెరుగ్గా పని చేస్తుంది. కడుపులో నొప్పి ఉబ్బరం, గ్యాస్, మల బద్ధకం సమస్యలు ఉండవు. వీటిని పొట్ట సమస్యలతో బాధ పడేవారు కూడా తినొచ్చు.

మాకరోని తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కూడా కంట్రోల్ లో ఉంటాయి. అలాగే గుండె జబ్బులు ఉన్న వారు సైతం మాకరోనిని తినవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మాకరోని తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరిగి.. ఇతర అనారోగ్య సమస్యలతో పోరాడుతుంది.

# కుప్పింటాకు టీ తాగితే.. మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది..!



హరితమంజరి.. దీన్ని కుప్పింటాకు అని కూడా పిలుస్తుంటారు. దీన్ని ఇంగ్లీష్‌లో నెటిల్ అని పిలుస్తుంటారు. చాలామందికి ఈ ఆకు గురించి తెలియకపోవచ్చు. కుప్పింటాకుతో టీ తయారు చేసుకుని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. దీనిలో విటమిన్ A, C, K, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. కుప్పింటాకు పొడి మార్కెట్లో.. కూడా దొరుకుతుంది. దీనితో టీ తయారు చేసుకుని తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

చిన్నారులలో ఉండే భయాలు, ఫోబియాలను పోగొట్టడం ఎలా?

యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయ్..

కుప్పింటాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఈ టీని క్రమం తప్పకుండా తీసుకుంటే.. శరీరంలో వాపును తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ నొప్పులు, అలెర్జీల లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది..

హరితమంజరి టీ తరచూ తీసుకుంటే.. రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇది ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా శరీరంలో రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి తోడ్పడుతుంది. హరితమంజరి తెల్ల రక్తకణాల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది, మొత్తం రోగనిరోధక పనితీరును ప్రోత్సహిస్తుంది.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది..

కుప్పింటాకు టీ.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తోడ్పడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కుప్పింటాకు టీ రోజూ తాగితే.. శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది, గుండె సంబంధ సమస్యల ముప్పు తగ్గుతుంది.

అలెర్జీ లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది..

కుప్పింటాకు టీలో.. యాంటిహిస్టామైన్ లక్షణాలు ఉంటాయి. ఇవి అలెర్జీ ప్రతిచర్యలను తగ్గిస్తాయి. ఈ టీ రోజూ తాగితే.. తుమ్ములు, దురద, రద్దీ వంటి అలెర్జీ లక్షణాల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది.

శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది..

కుప్పింటాకు టీ.. మూత్రవిసర్జనగా పనిచేస్తుంది, శరీరం నుంచి టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. ఈ టీ రోజూ తాగితే.. మూత్రపిండాలను శుభ్రపరుస్తుంది, లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలో నీటి నిలుపుదలను తగ్గించడానికి సహాయపడుతుంది.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది..

హరితమంజరి టీ.. తాగడం వల్ల జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి.. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇది కడుపు ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

షుగర్ పేషెంట్స్‌కు మంచిది..

హరితమంజరి టీ.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. షుగర్ పేషెంట్స్ పోషకాహారం తీసుకుంటూ, హరితమంజరి టీ తీసుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.

ఆరోగ్యకరమైన చర్మానికి మద్దతు ఇస్తుంది..

హరితమంజరి టీలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. శరీరంలోని వాపును తగ్గిస్తాయి, మొటిమల సమస్యను దూరం చేస్తుంది, యవ్వన ఛాయను ప్రోత్సహించడానికి తోడ్పడుతుంది. ఇది చర్మం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఎగ్జిమా, సోరియాసిస్ సమస్యల లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది.

జుట్టు ఒత్తుగా పెరుగుతుంది..

కుప్పింటాకులో ఎ, సి విటమిన్లతోపాటు జుట్టుని బలంగా ఉంచే డి, బి విటమిన్లూ నిండుగా ఉంటాయి. ఈ ఆకు పొడితో చేసే టీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. కుదుళ్ల నుంచి కురులు దృఢంగా ఉండేలా చేసి రాలకుండా చేస్తుంది.

# డ్రైఫ్రూట్స్, నట్స్ ఇలా తింటే బరువు పెరుగుతారు.. జాగ్రత్త..

నట్స్ ఆరోగ్యానికి మంచిది. ఇందులోని పోషకాలు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ, వీటిని తినేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

నట్స్ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది మన బాడీకి హెల్దీ ఫ్యాట్స్‌ని అందిస్తుంది. గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. వీటిని తినడం వల్ల బరువు తగ్గుతారు. అయితే, నట్స్ తినేటప్పుడు కొన్ని ఫాలో అవ్వాలి. ఆయుర్వేదం ప్రకారం రాత్రి నట్స్ తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. రాత్రుళ్ళు నట్స్ తింటే ఏమవుతుంది. వీటిని తినేటప్పుడు ఏవి ఫాలో అవ్వాలో తెలుసుకోండి.

రాత్రులు తింటే..

రాత్రి ఆకలిగా ఉన్నప్పుడు నట్స్ తింటే అది హెల్త్‌పై ఎఫెక్ట్‌ని చూపిస్తుంది. నిద్ర సమస్యలు వస్తాయి. సరిగ్గా జీర్ణమవ్వదు. జీర్ణ సమస్యలు వెంటాడతాయి. ఎందుకంటే నట్స్‌లో హెల్దీ ఫ్యాట్స్‌తో పాటు ఫైబర్ కూడా ఉంటుంది. దీని వల్ల గ్యాస్ ఏర్పడి ఒత్తిడి ఏర్పడుతుంది.

పోషకాహార లోపం..

రాత్రిపూట నట్స్ తింటే అందులోని పోషకాలు మనకి అందవు. వాటిలోని పోషకాలు అస్సలు శరీరానికి అందవు. దీంతో బరువు అలర్జీ రావడం, బరువు పెరగడం వంటి సమస్యలు వస్తాయి..

ఎలా తినాలి..

అయితే, నట్స్‌ని రాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నే తింటే చాలా సమస్యలు దూరమవుతాయి. వాత, పిత్త, కఫ సమస్యలు బ్యాలెన్స్

కొందరు అన్ని రకాల నట్స్ కలిపి తింటారు. అయితే, కాల్చిన నట్స్, ఇతర మసాలా పదార్థాలతో కలిపి తినడం మంచిది కాదు. అదే విధంగా, బాదంతో పాటు కుంకుమపువ్వు, ఖర్జూరాలు కలిపి తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది.

ఎంత మోతాదులో...

అదే విధంగా, ఆరోగ్యానికి మంచిది కదా అని ఎక్కువగా తినడం కూడా అంత మంచిది కాదు. మితంగానే తినాలి. వీటిని ఎక్కువగా తింటే బాడీలో కొవ్వు పెరిగి బరువు పెరుగుతారు. అందుకే ఎక్కువగా కాకుండా రోజుకి తక్కువగా తినాలి. రోజుకి, 4, 5కి మించి తినకపోవడమే మంచిది.

నమలడం..

అదే విధంగా వీటిని చక్కగా నమిలి తినాలి. అప్పుడే అవి చక్కగా జీర్ణమవుతాయి. వీటితో షేక్స్ కూడా చేయొచ్చు. అరటి, బాదం, పాలు వేసి షేక్ చేయొచ్చు. బాదం పాలు కూడా తయారు చేసుకోవచ్చు. రాత్రంతా నానబెట్టిన 5 బాదంపప్పులని మిక్సీ పట్టి పాలు తీయొచ్చు. వీటిని అలానే తాగొచ్చు. లేదా కాఫీ, టీలు కూడా తయారు చేసుకోవచ్చు. కొంతమందికి నట్స్ తిన్నప్పుడు అసిడిటీ సమస్యలు వస్తాయి. అలాంటి వారు నట్స్ తినకపోవడమే మంచిది.



## చన్నీటి స్నానం లేదా వేడి నీటి స్నానం.. శీతాకాలంలో ఏది మంచిది? ఆయుర్వేదంలో ఏం చెప్పారు..!



అన్ని కాలాలు వేరు.. శీతా కాలం వేరు. ఎండా కాలం, వర్షా కాలంలో ఎలా ఉన్నా కానీ.. శీతా కాలంలో మాత్రం చర్మం పరంగా, ఆరోగ్యం పరంగా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఎన్నో ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. సాధారణంగా కొంత మంది చన్నీటితో స్నానం చేస్తారు. మరి కొంత మంది వేడి నీటితో చేస్తారు. స్నానం చేస్తే మంచి రిలాక్సేషన్ దొరకుతుంది. చిరాకు పోయి.. మనసుకి హాయిగా ఉంటుంది. అయితే చన్నీటి స్నానం మంచిదా? వేడి నీటి స్నానం చేయడం మంచిదా? అనే డౌట్ చాలా మందిలో ఉంటుంది. మరి ఏ స్నానం వల్ల లాభాలు ఉన్నాయి? లేక నష్టాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

శీతా కాలంలో చన్నీటి స్నానం చేస్తే..: శీతా కాలంలో చన్నీటితో స్నానం చేయడం వల్ల బాడీలో వాతవ అనేది పెరుగుతుంది. దీని వల్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మం పొడి బారడం, బలహీనమైన జీవక్రియ వంటి సమస్యలు ఎదురవుతాయి. అంతే కాకుండా శరీరం నొప్పులు తీరవు. కానీ ఒకవేళ క్రమం తప్పకుండా చన్నీటితో స్నానం చేసే వారైతే మాత్రం.. శీతా కాలంలో కూడా చన్నీటి స్నానం చేయడం మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది శరీరంలో ఎలాంటి భంగం కలిగించదు. అంతే కాకుండా చన్నీటి స్నానం చేయడం వల్ల బ్లడ్ సర్క్యులేషన్ పెరుగుతంది. తెల్ల రక్తకణాలు అధిక శాతం, జీవ క్రియ రేటు ఎక్కువగా ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

శీతా కాలంలో వేడి నీటి స్నానం చేస్తే..: వింటర్ సీజన్ లో వేడి నీటితో స్నానం శరీర వాతాన్ని తగ్గిస్తుంది. అలాగే కండరాల నొప్పులు, ఒత్తిడి తగ్గుతుంది. మనసుకు, శరీరానికి ప్రశాంతంగా ఉంటుంది. అంతే కాకుండా వేడి నీళ్లు చేసేటప్పుడు వచ్చే పొగను పీల్చడం ద్వారా జలుబు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. చలి తీవ్రతను కూడా తగ్గిస్తుంది.

ఆయుర్వేదం ప్రకారం ఏ నీటితో చేస్తే మంచిది: ఆయుర్వేదం ప్రకారం చన్నీటి స్నానం చేయడం వల్ల వాతాన్ని పెంచడమే కాకుండా చలి కూడా పెరుగుతుంది. కాబట్టి శరీరం వేడిని కాపాడుకోవడానికి చాలా కష్ట పడాలి. చలి కాలంలో బాహ్య ప్రపంచం చల్లగా ఉంటుంది. శరీరం అంతర్గత వాతావరణాన్ని వెచ్చగా ఉంచడానికి ప్రయత్నిస్తుంది. కాబట్టి మీరు శీతాకాలంలో వేడి నీటితో స్నానం చేయడం వల్ల మంచి ప్రయోజనాలు ఉంటాయి. వేడి నీటి స్నానంతో చలి కారణంగా వణుకు తగ్గడమే కాకుండా ఒత్తిడి, కండరాల నొప్పులు, సీజనల్ గా వచ్చే వ్యాధులనూ దూరం చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## టూత్ బ్రష్‌లను టాయిలెట్ రూమ్‌లో పెడుతున్నారా.. అయితే వెరీ డేంజర్!

టూత్ బ్రష్.. ఇది లేకపోతే మనకు పని స్టార్ట్ కాదు. రోజూ మనం ఉపయోగించే వస్తువుల్లో ఇది కూడా ఒకటి. రోజుకు కనీసం రెండు సార్లు అయినా బ్రష్ చేయడం మంచిదని వైద్య నిపుణులు చెబుతూ ఉంటారు. ఉదయం, రాత్రి బ్రష్ చేయడం వల్ల దంతాలు స్ట్రాంగ్ గా, బలంగా ఉంటాయి. అలాగే పళ్లు కూడా తెల్లగా ఉంటాయి. కాబట్టి బ్రష్ ని ఎప్పుడూ జాగ్రత్తగా ఉంచుకోవాలి. దుమ్మూ, ధూళి పడకుండా చూసుకోవాలి. అయితే కొంత మంది టూత్ బ్రష్ లను బాత్రూమ్ లలో పెడుతూంటారు. ఇది మంచి పద్దతి కాదని నిపుణులు చెబుతున్నారు. టూత్ బ్రష్ ని టాయిలెట్ లో ఉంచి చాలా సమస్యలు వస్తాయట.. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

టూత్ బ్రష్ ని టాయిలెట్ లో ఉంచడం వల్ల క్రిములు ఎక్కువగా చేరే ప్రమాదం ఉంది. ఎందుకంటే బాత్ రూమ్ లో వాతావరణం తేమగా ఉంటుంది. దీని వల్ల రోగకారక క్రిములు ఎక్కువగా తిరుగుతాయి. ఇవన్నీ కూడా అంటు వ్యాధులకి కారణం అయ్యే అవకాశం ఉంది.

అంతే కాకుండా బ్రష్ ని బాత్ రూమ్ లో ఉంచడం వల్ల.. కంటికి కనిపించని విసర్జన అవశేషాలు చేరే అవకాశం ఉంది. ఫ్లష్ చేసేటప్పుడు వచ్చే నీటి బిందువుల ద్వారా క్రిములపై చేరతాయి. టాయిలెట్ లో బ్రష్ ఉంచడం వల్ల.. కంటికి కూడా కనిపించని సూక్ష్మ క్రిములు కూడా బ్రష్ లోకి చేరతాయి. ఇవి మనకు తెలియకుండా బాడీలోకి చేరి.. వ్యాధులు కలుగజేసేందుకు కారకాలు అవుతాయి.

బ్రష్ ని వీలైనంత వరకూ బాత్ రూమ్ కి దూరంగా ఉంచడమే మంచిది. కాస్త గాలి, ఎండ తగిలే ప్రాంతంలో పెడితే.. ఎండ వేడికి క్రిములు నశిస్తాయి. ఒకవేళ కుదరని సమయంలో బాత్ రూమ్ లో పెడితే బ్రష్ కేసులు వాడటం మంచిది. దీని వల్ల క్రిములు చేరకుండా ఉంటాయి. అలాగే అప్పుడప్పుడు టూత్ బ్రష్ లను వేడి నీటిలో ముంచి లేపితే చాలా మంచిది.



## రెండు తేదీలపై అజిత్ కుమార్ టీం ఫోకస్..

### విదాముయార్చి ఏ డేట్‌కు రిలీజయ్యేనో..?

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల తేదీపై ఏదో ఒక న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తున్నా మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన బయటకు రావడం లేదు. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా విదాముయార్చి రిలీజ్‌పై ఆసక్తికర న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఈ చిత్రానికి రెండు విడుదల తేదీలను పరిశీలిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తాజా వార్తల ప్రకారం ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలనుకుంటున్నారని ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. మరి మేకర్స్ ఈ రెండింటిలో ఏదో ఒక డేట్‌ను ఫైనల్ చేస్తారా..? లేదంటే మరో తేదీని ప్రకటిస్తారా..? అనేది తెలియాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్రలో నటిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో ఆరవ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. అజిత్ కుమార్ దీంతోపాటు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడని తెలిసిందే. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.






## సెన్సార్ పూర్తి చేసుకున్న గేమ్ ఛేంజర్


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల ఎదురుచూపులకు బ్రేక్ చేస్తూ.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 8 రోజులు కూడా లేకపోవడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. రన్ టైం విషయానికి వస్తే.. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది. మరోవైపు ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించబోతున్నాడు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు.

## త్రిబాణధారి బార్బరిక్‌తో ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## బాలయ్య కొత్త పాట రిలీజ్

సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.





## లవ్ స్టోరీని రివీల్ చేసిన క్రీర్తిసురేష్

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్. తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్. 12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది. 'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com